Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

మంగళవారం, జనవరి 21, 2025 | సంపుటి - 20 | సంచిక 111 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



విలేకరులు కావలెను

అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును

రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

వివరాలకు సంప్రదించండి 6305584064


## శబరిమల అయ్యప్పస్వామి ఆలయం మూసివేత



శబరిమల : కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలో మండలపూజ, మకర విళక్కు వార్షిక పూజలు వైభవంగా ముగిశాయి. దీంతో సోమవారం ఉదయం ఆలయాన్ని మూసివేసినట్లు ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు అధికారులు వెల్లడించారు.

# రాహుల్ గాంధీకి ఊరట

**క్రిమినల్ కేసు విచారణను నిలిపివేసిన సుప్రీంకోర్టు**

**కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి భారీ ఊరట లభించింది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా, బీజేపీపై చేసిన వ్యాఖ్యలకు గానూ దాఖలైన పరువు నష్టం కేసులో ఆయనపై క్రిమినల్ విచారణను సుప్రీంకోర్టు నిలిపివేసింది.**



న్యూఢిల్లీ : 2018 లో బెంగళూరులో జరిగిన విలేకరుల సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై రాహుల్ గాంధీ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. అమిత్ షా ఓ హత్య కేసులో నిందితుడని రాహుల్ ఆరోపించారు. ఆ ఘటనలో రాహుల్‌పై క్రమినల్ డిఫమేషన్ కేసు బుక్ చేశారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ కార్యకర్త నవీన్ ఝా పరువు నష్టం కేసు దాఖలు చేశారు. దీనిపై ట్రయల్ కోర్టు విచారణ జరిపింది. విచారణ సందర్భంగా వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలన్న రాహుల్ అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. 2లో

# దావోస్‌లో సీఎం రేవంత్ బృందం

## పెట్టుబడులు లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం



**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం దావోస్ చేసుకుంది. ఆయనవెంట ఐటిశ్యాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ ఇతర ప్రతినిధులు ఉన్నారు. సింగపూర్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని ఆదివారం రాత్రి దావోస్ పర్యటనకు బయలు దేరింది. దావోస్‌లో నాలుగు రోజుల పాటు జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు.**

హైదరాబాద్ : వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా తెలంగాణకు ఉన్న సానుకూలతలను చాటి చెప్పి పెట్టుబడులను తెచ్చే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి బృందం దావోస్ పర్యటనకు వెళ్లింది. పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యంగా దావోస్ లో రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతుంది. ప్రపంచ అగ్రశ్రేణి పరిశ్రమలు, సంస్థల అధినేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీకానున్నారు. పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసేందుకు దావోస్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. గత ఏడాది దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది. ఈసారి అంతకు మించి పెట్టుబడులను తేవడమే లక్ష్యంగా తమ పర్యటన కొనసాగుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల అధికారులతో సమీక్షలో వెల్లడించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులతో అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు హైదరాబాద్ అడ్డాగా మారింది. ఐటీ, ఏఐ, ఫార్మా, తయారీ రంగాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతోపాటు ఇటీవల ప్రకటించిన పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి విధానం (క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ)పై ప్రముఖ కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి.

మిగతా 2లో

## దావోస్‌లో ఇద్దరు తెలుగు సిఎంల భేటీ




స్విట్జర్లాండ్ లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు తెలుగు రాష్ట్రాల నుంచి ఇద్దరు సీఎంలు మంత్రులు హాజరయ్యారు. మంత్రులతో కలిసి దావోస్ పర్యటనకు వెళ్లిన సమయంలో అరుదైన కలయిక జరిగింది. జ్యూరిచ్ చేరుకున్న ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం.. అదే ఎయిర్ పోర్టులో అప్పటికే అక్కడ ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. తెలుగు రాష్ట్రాల ఇద్దరు సీఎంలు, మంత్రులు ఒకే చోట కలిసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## ప్రియుడిని చంపిన ప్రియురాలికి ఉరిశిక్ష

**తిరువనంతపురం స్థానిక కోర్టు సంచలన తీర్పు**

**ఆమె నేరాన్ని తక్కువగా చేయరాదని భావించిన కోర్టు**



## మళ్లీ తెలంగాణలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు



హైదరాబాద్ : తెలంగాణ వ్యాప్తంగా చల్లని గాలులు వీస్తున్నాయి. పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యాయి. చలి విపరీతంగా ఉండడంతో ఆయా ప్రాంతాల ప్రజలు వణికిపోతున్నారు. వృద్ధులు, చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు ప్రాంతాల్లో పొగమంచు కూడా దట్టంగా కురుస్తోంది.



## మాటలు కోటలు.. చేతలు గల్లీ కూడా దాటవు

**రాష్ట్రంలో కనీసం జీతాలు కూడా ఇవ్వలేని స్థితి : హరీశ్‌రావు**

హైదరాబాద్ : సీఎం రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతాయని కానీ చేతలు మాత్రం గల్లీ కూడా దాటదని, ప్రతి నెలా మొదటి తారీఖున ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామన్న సీఎం, మంత్రుల మాటలు నేతి బీరకాయలో నెయ్యిచందంగా మారాయని అనేకసార్లు రుజువయ్యాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకే కాదు.. మహిళల హక్కులను కాపాడే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన మహిళా కమిషన్ సభ్యులకు గత సంవత్సర కాలం నుంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీతాలు ఇవ్వడం లేదని తాజాగా నా దృష్టికి వచ్చింది అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

## విద్యార్థి దశ నుంచి రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

**విద్యార్థులకు మంత్రి పొన్నం సూచన**



హైదరాబాద్ : రోడ్డు ప్రమాదాల నివారణ విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని విద్యార్థులకు కు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ నాచారంలోని డీపీఎస్ స్కూల్లో సోమవారం చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ప్రారంభించారు.

# పెట్టుబడులకు ఏపి స్వర్గధామం

## పెద్ద ఎత్తున పెట్టుబడులతో రండి

## 'జాబ్స్ ఫర్ తెలుగు' కార్యక్రమంలో చంద్రబాబు పిలుపు



**రాష్ట్రానికి పెట్టుబడులు సాధించడమే లక్ష్యంగా ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన సీఎం చంద్రబాబు బృందం జ్యూరిచ్‌లో అక్కడి తెలుగు పారిశ్రామికవేత్తలతో భేటీ అయింది. పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ అనుకూలంగా ఉందని, పెద్ద ఎత్తున ఇన్వెస్ట్ చేసేందుకు ముందుకు రావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. 'జాబ్స్ ఫర్ తెలుగు' కార్యక్రమంలో భాగంగా ఏపీలోనూ, యూరప్ లోనూ ఉద్యోగ, ఉపాధి, పెట్టుబడి అవకాశాలపై తెలుగు పారిశ్రామికవేత్తలు ప్రెజెంటేషన్ ఇచ్చారు.**

అమరావతి : ఇప్పటి వరకు పశ్చిమాసియా, అమెరికా దేశాలకు పెద్దఎత్తున ప్రవాసాంధ్రులు తరలివెళ్లారని, ఇప్పుడు యూరప్‌లోనూ విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు. వర్కర్లకు ఇమ్మిగ్రేషన్ పాలసీలు అనుకూలంగా మారుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా యూరప్‌లో తెలుగు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలకు సంబంధించిన పుస్తకాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. యూరప్‌లో క్రిఎ-టో తరహా ఆర్థిక వ్యవస్థను స్టార్టప్‌గా పెట్టామని తెలుగు పారిశ్రామిక వేత్తలు వివరించారు. ఏపీని క్రిఎ-టోజోన్, క్రిఎ-టో ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దే అవకాశముందని తెలిపారు. దీనిపై చంద్రబాబు పలు ఆసక్తికర ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. 2లో

## ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచారం కేసు

**దోషి సంజయ్ రాయ్‌కి జీవిత ఖైదు**

**బాధితురాలి కుటుంబానికి 17 లక్షల పరిహారం**

**కోల్‌కతాలోని సిల్దా కోర్టు సంచలన తీర్పు**



కోల్‌కతా : కోల్‌కతా ఆర్‌జీకర్ మెడికల్ కాలేజీలో ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచారం కేసుకు సంబంధించి దోషి సంజయ్ రాయ్ కి కోల్‌కతాలోని సిల్దా కోర్టు జీవిత ఖైదు శిక్ష వేస్తూ తీర్పు నిచ్చింది. ఈ కేసులో ఇప్పటికే విచారణను పూర్తి చేసిన కోల్‌కతాలోని సీల్దా కోర్టు.. గత శనివారం సంజయ్ రాయ్ దోషి అని తేల్చింది.

# సఫాయి అన్నకు సలాం కొట్టిన ఒకే ఒక్కడు కేసీఆర్

**కేసీఆర్ పాలనలో హ్యాపీగా కార్మికులు**

**మూడుసార్లు జీతాలు పెంచిన దేవుడు కేసీఆర్**

**అంగన్‌వాడీల జీతం రూ. 4500 ఉంటే రూ. 13650కు పెంచాం**

**మాజీ మంత్రి కేటీఆర్**

హైదరాబాద్ : ఈ రాష్ట్రంలో పని చేసే కార్మికుల అభివృద్ధి కోసం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. సఫాయి అన్న.. నీకు సలాం అన్న సీఎం ఈ దేశంలో ఎవరూ లేరు.. కేవలం కేసీఆర్ మాత్రమే అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ హమాలీలు, ఆటో డ్రైవర్ల కోసమే కాదు.. అందరి కోసం పని చేశారు. కార్మికుల ఇబ్బందులు, చికాకులు పరిష్కరించేందుకు కేసీఆర్ ఎంతో కృషి చేశారు. జీహెచ్ఎంసీలో సఫాయి కార్మికులకు మూడు సార్లు జీతాలు పెంచారు. తెలంగాణ ఏర్పడక ముందు నాటి ప్రభుత్వాలు అంగన్‌వాడీ టీచర్లను గుర్రాలతో తొక్కించారు. కానీ కేసీఆర్ ప్రభుత్వం వారిని పెద్ద మనసుతో ఆశీర్వదించింది. అంగన్‌వాడీల జీతం రూ. 4500 ఉంటే రూ. 13650 కు పెంచారు. మినీ అంగన్ వాడీలకు రూ. 2200 ఉంటే రూ.7800 చేశారు. 2లో



# శబరిమల అయ్యప్పస్వామి ఆలయం మూసివేత

పందలం రాజకుటుంబ ప్రతినిధి త్రికేత్తనాల్ రాజరాజ వర్మ అయ్యప్ప దర్శనం చేసుకున్న తర్వాత సోమవారం ఉదయం 6.30 గంటలకు ఆలయాన్ని మూసివేశామని పేర్కొన్నారు. ఈ సీజన్‌లో 53 లక్షల మందికిపైగా భక్తులు అయ్యప్ప స్వామివారిని దర్శించుకున్నారని తెలిపారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. రెండు నెలల పాటు జరిగే మండల-మకర విళక్కు వార్షిక పూజల కోసం నవంబర్ 15న అయ్యప్ప ఆలయాన్ని పూజారులు తెరిచారు. మండల పూజ అనంతరం డిసెంబర్ 26న గుడిని మూసివేశారు. 41 రోజులపాటు సాగిన పూజల్లో లక్షలాది మంది భక్తులు పాల్గొన్నారు. నాలుగు రోజుల విరామం తర్వాత డిసెంబర్ 30న సాయంత్రం 4 గంటలకు మళ్లీ ఆలయాన్ని తెరిచారు. ఈ సీజన్‌లో అయ్యప్ప ఆలయానికి భక్తులు పోటెత్తారు. రోజుకు లక్షలాది మంది భక్తులు అయ్యప్పను దర్శించుకున్నారు. మొత్తం 53 లక్షల మందికిపైగా భక్తులు అయ్యప్ప దర్శనం చేసుకున్నట్లు టీడీపీ తెలిపింది. సోమవారం ఉదయం 5 గంటలకు ఆలయాన్ని తెరిచి, తూర్పు మండపంలో గణపతి హెూమం చేశామని. ఆ తర్వాత మేల్శాంతి అరుణ్ కుమార్ నంబూద్రి అయ్యప్ప విగ్రహానికి విభూతాభిషేకం నిర్వహించి, దానిని రుద్రాక్షలతో అలంకరించారని వెల్లడించారు. 'హరివరాసనం' పారాయణం తర్వాత మేల్శాంతి ఆలయ దీపాలను ఆర్పి గర్భగుడిని అధికారికంగా మూసివేశామని చెప్పారు. అనంతరం ఆలయ తాళాలను రాజకుటుంబ సభ్యుడికి అప్పగించామని తెలిపారు.

# పెట్టుబడులకు ఎపి స్వర్గధామం

ఆయన వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి నారా లోకేశ్, ఎంపీ టీజీ భరత్ ఉన్నారు. ఏపీలో మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్ అండ్ డీ, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ప్రెసిషన్ ఇన్‌స్ట్రుమెంట్స్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నారా లోకేశ్ కోరారు. పరిశ్రమల ఏర్పాటుకు ఏపీలో పూర్తి సానుకూల వాతావరణం ఉందన్నారు. 'మా ప్రభుత్వం ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాలు అమలు చేస్తోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇస్తున్నాం. అనుమతులన్నీ 15 రోజుల్లో ఇచ్చేలా ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేశాం. ఏపీలో తీరప్రాంతం, విశాలమైన రోడ్లు, ఎయిర్ కనెక్టివిటీ ఉన్నాయి. విశాఖపట్నం, కాకినాడ, కృష్ణపట్నం నౌకాశ్రయాలు ఉన్నాయి. త్వరలో భోగాపురం ఎయిర్‌పోర్టు, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు అందుబాటులోకి వస్తాయి' అని లోకేశ్ తెలిపారు.

# మాటలు కోటలు.. చేతలు గల్లీ కూడా దాటవు

ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో మహిళా కమిషన్‌కు రూ. 2 కోట్ల 42 లక్షలు కేటాయించినప్పటికీ విడుదల చేసింది రూ. 20 లక్షలకు మించి లేదు. న్యాయమూర్తులతో సమానంగా వ్యవహరించబడే మహిళా కమిషన్ సభ్యులకే జీతాలు చెల్లించలేక పోతే ఈ ప్రభుత్వం సామాన్య మహిళల హక్కులను ఏ విధంగా కాపాడుతుంది..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. వెంటనే మహిళా కమిషన్ సభ్యుల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, ఇక నుంచి మొదటి తారీఖునే మహిళా కమిషన్ సభ్యులకు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కోరుతున్నానని హరీశ్‌రావు తెలిపారు.

# విద్యార్థి దశ నుంచి రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

విద్యార్థులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్ నిబంధనలను తెలుసుకునేలాగా ట్రాఫిక్ అవేర్నెస్ చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి హాజరై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. విద్యార్థి దశలోనే ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. గతంలో రోడ్డు భద్రత అవగాహనపై వారోత్సవాలు ఉండేవని, ఇప్పుడు వాటి స్థానంలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు తీసుకొచ్చామన్నారు. రవాణా శాఖలో కొత్తగా స్క్రాప్ పాలసీ, ఈవీ పాలసీ తీసుకొచ్చామని పేర్కొన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ పాటించి.. మీ తల్లిదండ్రులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో పొల్యూషన్ కంట్రోల్ చేయడానికి స్క్రాప్ పాలసీ తెచ్చామని చెప్పారు. రోడ్ సేఫ్టీపై విద్యార్థి దశలోనే ట్రాఫిక్ అవగాహన కల్పించేందుకు పాఠ్య పుస్తకంలో ట్రాఫిక్ అవేర్నెస్?పై ఒక పాఠంగా చేర్చేందుకు ప్రణాళికలు చేస్తున్నామని పేర్కొన్నారు. స్కూల్?లో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ఏర్పాటుకు సహకరించిన డీపీస్ స్కూల్ యాజమాన్యానికి ఈ సందర్భంగా మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల కోసం మరో అవకాశం

## నేటి నుంచి గ్రామసభల్లో దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్ : కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు మరో అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం. జనవరి 21 నుంచి జరిగే గ్రామ సభల్లో వీటి కోసం అప్లికేషన్లు స్వీకరించాలని కలెక్టర్లను ఆదేశించారు సీఎస్ శాంతి కుమారి. దీనికి సంబంధించి గైడ్స్ లైన్స్ తో సర్క్యులర్ పంపించారు. గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో పేర్లు చేర్చడానికి దరఖాస్తులు స్వీకరించాలి. ఒకే కుటుంబం నుంచి వేరే పడ్తున్న కుటుంబాలకు కొత్త కార్డులు ఇచ్చేందుకు అప్లికేషన్లు తీసుకోవాలి. కుటుంబ పెద్దతో పాటు ఇతర కుటుంబ సభ్యుల వివరాలు, వారి ఆధార్ కార్డులు, కులం, మొబైల్ నంబర్, చిరునామా వంటి వివరాలను తీసుకోవాలని గైడ్ లైన్స్ లో స్పష్టం చేశారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో చిరుతపులి కలకలం

## బర్రెపై దాడి.. ఆందోళన ప్రజలు

రాజన్న సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లాలో చిరుత పులి కలకలం సృష్టిస్తోంది. ఓ బర్రెపై చిరుత దాడి చేసి చంపింది. చిరుత సంచారంతో స్థానిక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. గంభీరావుపేట మండల పరిధిలోని ముస్తాఫానగర్ గ్రామ శివారులో రాసమల్ల రాజు అనే రైతుకు వ్యవసాయ పొలం ఉంది. అయితే పొలంలోనే పశువుల కోసం ఓ షెడ్‌ను నిర్మించాడు. అందులో బర్రెను కట్టేసి ఆదివారం రాత్రి ఇంటికి వచ్చాడు. ఇక సోమవారం తెల్లవారుజామున పొలం వద్దకు వెళ్లి చూడగా, బర్రె రక్తపు మడుగులో పడి ఉంది. ఆందోళనకు గురైన రాజు.. గ్రామస్తులను అప్రమత్తం చేశాడు. ఇక అతని పొలంలో పులి పాదముద్రలను గుర్తించారు. దీంతో అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. పులి పాదముద్రలను అధికారులు నిర్ధారించారు. అనంతరం రైతులను, స్థానికులను అధికారులు అప్రమత్తం చేశారు. చిరుత కదలికలపై రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

# దావోస్‌లో సిఎం రేవంత్ బృందం

గత ఏడాది దావోస్ పర్యటనతోపాటు అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. కాగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో మరో భారీ ఐటీ పార్కు ఏర్పాటు కానుంది. రూ.450 కోట్లతో కొత్త ఐటీ పార్కును ఏర్పాటు చేసేందుకు సింగపూర్‌కు చెందిన క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ముందుకు వచ్చింది. సుమారు 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యాలతో ఈ ఐటీ పార్కును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. దావోస్ వేదికగా మంగళవారం నుంచి నాలుగు రోజులపాటు జరిగే 'ప్రపంచ ఆర్థిక ఫోరం' వార్షిక సదస్సులో ఈ బృందం పాల్గొననుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కంపెనీలు ఈ సదస్సుకు హాజరు కానున్న నేపథ్యంలో.. ఆ వేదికపై తెలంగాణలో కంపెనీల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించి, హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా పరిచయం చేయనున్నారు.

# సఫాయి అన్నకు సలాం కొట్టిన ఒకే ఒక్కడు కేసీఆర్

ఇటీవల హైదరాబాద్ నగరంలో ఆశా వర్కర్ల పట్ల పోలీసుల అసభ్యంగా ప్రవర్తించారు.సీఎం రేవంత్ రెడ్డి మాదిరిగానే పోలీసులు కూడా ప్రవర్తించారు. ఆశావర్కర్లకు జీతాలు రూ. 2500 ఉంటే రూ. 9750 దాకా తీసుకువెళ్లాం. ఉపాధి హామీలో పని చేసే ఫీల్డ్ అసిస్టెంట్లకు కూడా జీతాలు పెంచినం. అన్ని రంగాల్లో పని చేసే కార్మికులను గుండెల్లో పెట్టుకున్నామని కేటీఆర్ తెలిపారు. హెూంగార్డుల విషయం బాధాకరం. మొన్న ఒక హెూంగార్డు కలిసి కళ్లల్లో నీళ్లు పెట్టుకున్నడు. రూ. 9 వేలు ఉండే జీతాన్ని రూ. 25 వేలు చేసిండు కేసీఆర్.. ఆయన దేవుడు. ఎందుకు ఓడగొట్టారు. ఆయన ఉంటే మాకు ఇంకా లాభం జరిగేది. పోలీసులతో సమానంగా పే స్కేలు వచ్చేది.. మూడు పూటల అన్నం తింటున్నాం అంటే కేసీఆర్ పుణ్యమే అని ఆ హెూంగార్డు చెప్పి బాధపడ్డాడని కేటీఆర్ గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 73 శాతం వేతనాలు పెంచారు. దేశంలో అత్యధిక జీతాలు పొందుతున్న ఉద్యోగులు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులే. ఇది చిన్న విషయం కాదు. కాంట్రాక్టర్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పీఆర్సీ వర్తింపజేశాం. అలాగే నాలుగున్నర లక్షల మంది బీడీ కార్మికులకు పెన్షన్లు ఇచ్చాం. 26 లక్షల మంది ప్రయివేటు డ్రైవర్లకు 5 లక్షల జీవిత బీమా ఇచ్చారు కేసీఆర్. వైద్య రంగం, మున్సిపల్ రంగంలో జీతాలు పెంచుకుంటూ పోయామని కేటీఆర్ తెలిపారు.

# ప్రియుడిని చంపిన ప్రియురాలికి ఉరిశిక్ష

తిరువనంతపురం : కేరళ రాజధాని తిరువనంతపురం కోర్టు మరో కీలక తీర్పు వెల్లడించింది. ప్రియుడిని చంపిన కేసులో ప్రియురాలికి ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. 2022లో కేరళలో విషం కలిపిన కూల్‌డ్రింక్ ఇచ్చి ప్రియుడు శరోన్ రాజ్‌ను ప్రియురాలు గ్రీష్మ చంపిన ఘటన సంచలన సృష్టించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. పూర్తి ఆధారాలు సేకరించి కోర్టుకు సమర్పించారు. ఆధారాలను పరిశీలించిన తిరవనంతపురం కోర్టు.. గ్రీష్మకు ఉరిశిక్ష విధిస్తూ కోర్టు వెలువరించింది. అంతేకాదు.. శరోన్ రాజ్ ను చంపేందుకు గ్రీష్మకు సహకరించిన బంధువుకు మూడేళ్ల జైలు శిక్ష విధించింది. కేరళలో బాయ్‌ఫ్రెండ్‌ను 2022లో చంపిన గ్రీష్మ అనే యువతికి స్థానిక నెయ్యట్టింకర అదనపు జిల్లా సెషన్స్ కోర్టు మరణ శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. ఈ కేసులో మూడవ నిందితుడు, ఆమెకు సహకరించిన ఆమె మేనమామ నిర్మలకుమారన్ నాయర్‌కు కోర్టు మూడు సంవత్సరాల కారాగార శిక్ష విధించింది. విద్యాపరమైన తన విజయాలు, గత నేర చరిత్ర లేకపోవడం, తన తల్లిదండ్రులకు ఏకైక కుమార్తెను కావడం వంటి కారణాలను పేర్కొని తనకు శిక్ష విధించడంలో కనికరం చూపాలని 24 ఏళ్ల దోషి కోర్టును అభ్యర్థించింది. అయితే, ఆమె క్రూర నేరానికి పాల్పడి, సాక్షాలను చెరిపివేసి, దర్యాప్తును తప్పుదోవ పట్టించిందని, ఆమె వయస్సును పరిగణనలోకి తీసుకోలేమని కోర్టు తన 586 పేజీల తీర్పులో స్పష్టం చేసినట్లు ప్రాసిక్యూటర్ వెల్లడించారు. తనతో రిలేషన్‌షిప్ ముగించేందుకు శరణ్ రాజ్ (23) ఒప్పుకోలేదని పెస్టిసైడ్ కలిపిన డ్రింక్ తాగించి అతనిని గ్రీష్మ చంపేసింది. ఆ ఘాతుకం జరిగిన సమయానికి ఆమె వయస్సు 22 సంవత్సరాలు. ఇక ప్రాసిక్యూషన్ నేరాన్ని రుజువు చేయడానికి సందర్భోచిత, డిజిటల్, శాస్త్రీయ అంశాలపై ఆధారపడిందని కోర్టు పేర్కొన్నది. దోషి దశలవారీగా ఈ నేరం సాగించడానికి కుట్ర పన్నిందని, ఆమెకు నేర నేపథ్యం ఉందని, గతంలో ఆ యువకుని హత్యకు ప్రయత్నించిన ఆమె దర్యాప్తును తప్పుదోవ పట్టించేందుకు అరెస్టు తరువాత తన ప్రాణం తీసుకునేందుకు ప్రయత్నించిందని కూడా కోర్టు పేర్కొన్నది. కాగా, ఇది అత్యంత అరుదైన కేసు అని, నిందితులకు ఉరిశిక్ష విధించాలని వాదించినట్లు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ వీఎస్ వినీత్ కుమార్ మీడియాతో చెప్పారు. ఇది ఆదర్శప్రాయమైన ఒక తీర్పుగా ఆయన పేర్కొన్నారు. 2022లో గ్రీష్మ తన ప్రియుడు శరణ్ రాజ్‌కు పారాక్వాట్ అనే పెస్టిసైడ్ కలిపిన ఆయుర్వేద టానిక్‌తో విషం ఇచ్చింది. దానితో అతని శరీరంలోని పలు అవయవాలు విఫలం కావడంతో 11 రోజుల తరువాత అతను చనిపోయాడు. తమిళనాడుకు చెందిన ఆర్మీలో పని చేసే ఒక వ్యక్తితో తన పెళ్లి ఖాయం కావడంతో రాజ్‌తో తన అనుబంధాన్ని ముగించాలని ఆమె అనుకుంది. కానీ తమ సంబంధం ముగింపునకు అతను నిరాకరించడంతో హత్యకు గ్రీష్మ పథకం వేసింది. హతుడు శరణ్ రాజ్ తిరువనంతపురం జిల్లా పరశ్శల వాసి. హత్యతో సహా భారతీయ న్యాయ సంహితలోని వివిధ సెక్షన్ల కింద గ్రీష్మ దోషిగా తేలింది. ఆమె మేనమామ నిర్మలకుమారన్ నాయర్ సాక్షాలను ధ్వంసం చేసిన కేసులో దోషిగా తేలాడు. అయితే, కస్టడీలోకి తీసుకున్న అతని తల్లి సాక్షాధారాలు లేకపోవడంతో నిర్దోషిగా విడుదల అయింది. కేసు దర్యాప్తును పర్యవేక్షించిన అప్పటి ఎస్‌పి డి శిల్ప కోర్టు తీర్పును స్వాగతిస్తూ, పోలీస్ దర్యాప్తు బృందం సమష్టి కృషికి ఇది విజయం అని అన్నారు.

# ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచారం కేసు

ఈ కేసులో సోమవారం తీర్పును వెలువరిస్తామని చెప్పిన కోర్టు.. తాజాగా అతడికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పును ఇచ్చింది. ఇక సంజయ్ రాయ్ కి ఏం శిక్ష విధిస్తారని దేశం మొత్తం తీవ్ర ఉత్కంఠగా ఎదురుచూస్తుండగా.. అతడికి జీవిత ఖైదు విధించారు. మరోవైపు ఇంత దారుణంగా హత్యాచారం చేసిన సంజయ్ రాయ్ కి ఉరిశిక్ష విధించాలనే డిమాండ్లు వెల్లువెత్తాయి. కేసులో తీర్పు ఇవ్వడానికి ముందుగా సీల్దా కోర్టు జడ్జి జస్టిస్ అనిర్బన్ దాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు అరుదైనది అని తాను భావించడం లేదని.. అందుకే చనిపోయే వరకు జైలు శిక్ష అనుభవించాలని తీర్పును ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇదే సమయంలో ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన బాధితురాలి తల్లిదండ్రులకు రూ. 17 లక్షల పరిహారం చెల్లించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. 2023 ఆగస్ట్ 9వ తేదీ రాత్రి కోల్‌కతాలోని ఆర్జీకర్ హాస్పిటల్ సెమినార్ రూమ్‌లో నిద్రిస్తున్న జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, ఆపై హత్య జరగడం దేశంలో తీవ్ర సంచలనాన్ని రేపింది. మొదట కోల్‌కతా పోలీసులు ఈ కేసు విచారణ ప్రారంభించగా.. పశ్చిమ బెంగాల్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో సీబీఐ రంగంలోకి దిగింది. ఈ నేపథ్యంలోనే స్పెషల్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన సీబీఐ.. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ పేరును మాత్రమే అందులో చేర్చింది. అయితే ఈ ఘటనలో సామూహిక అత్యాచారం విషయాన్ని ఛార్జిషీట్‌లో పేర్కొనలేదు. ఆర్జీకర్ మెడికల్ ఆస్పత్రి ఆవరణలోని సీసీటీవీలో నమోదైన దృశ్యాల ఆధారంగా సంజయ్ రాయ్ ని గతేడాది ఆగస్ట్ 10వ తేదీన కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేశారు. ఇదే కేసులో అరెస్ట్ అయిన ఆర్జీకర్ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్, తాలా పోలీస్ స్టేషన్ మాజీ ఆఫీసర్ ఇంఛార్జ్ అభిజిత్ మండల్‌లకు ఇప్పటికే బెయిల్ లభించింది. ఈ ఘటనలో సాక్ష్యాలు తారుమారు చేశారనే ఆరోపణలపై వారు అరెస్టు కాగా.. అరెస్ట్ తర్వాత 90 రోజుల్లో పోలీసులు, సీబీఐ ఛార్జిషీట్ ÷ల్ చేయకపోవడంతో వారికి బెయిల్ వచ్చింది. జంజర్రాయ్‌కు జీవిత ఖైదు శిక్ష విధించింది. అతడు మరణించే వరకు జైల్లోనే ఉంచాలని కోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది. అలాగే సంజయ్‌రాయ్‌కు రూ.50 వేల జరిమానా సైతం కోర్టు విధించింది. ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేసింది. అందులోభాగంగా మొత్తం120 మంది సాక్షులను సీబీఐ విచారించింది. దీంతో భారత న్యాయసంహిత చట్టంలోని సెక్షన్లు 64, 66,103/1 కింద సంజయ్‌కు జీవిత ఖైదు విధించింది. బాధితురాలి కుటుంబానికి న్యాయం జరగాలంటూ దేశవ్యాప్తంగా వైద్యులంతా ఆందోళనకు దిగారు. ఇక పశ్చిమ బెంగాల్ వైద్యులు అయితే.. తమ ఆందోళనలను మరింత ఉధృతం చేశారు. ఆ క్రమంలో వైద్య సేవలు సైతం నిలిచిపోయాయి. దీంతో వారితో చర్చలు జరిపేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. కానీ వైద్యులు.. తమ డిమాండ్లను మమతా బెనర్జీ ముందు ఉంచారు. కానీ వాటిలో కొన్నింటిని మాత్రమే ఆమె ఒప్పుకున్నారు. అనంతరం ప్రభుత్వం దిగి వచ్చి.. వైద్యులతో చర్చలు జరిపింది. అందుకు న్యాయం చేస్తామని.. అందుకు కొంత గడువు కోరింది. దీంతో వైద్యులు సానుకూలంగా స్పందించారు. కానీ ఇచ్చిన హామీలు ప్రభుత్వం నెరవేర్చక పోవడంతో.. వైద్యులు మళ్లీ ఆందోళన బాట పట్టారు. మరోవైపు అత్యవసర సేవలకు ఎటువంటి అటంకం కలిగించమని వైద్యులు ప్రభుత్వానికి హామీ ఇచ్చారు. ఇక ఈ హత్యాచార ఘటనపై ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రి సూపరింటెండెంట్ సందీప్ ఘోష్ వెంటనే స్పందించారు. ఈ హత్యాచార ఘటనను ఆయన ఖండించారు. మృతురాలు తన కుమార్తెతో సమానమన్నారు. ఈ తరహా ఘటనలు భవిష్యత్తులో జరగకూడదని ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఆ కొద్ది రోజులకే ఆయన ఆసుపత్రి సూపరింటెండెంట్ పదవికి రాజీనామా చేశారు. అయితే ఆ వెంటనే ఆయన్ని మరో మెడికల్ కాలేజీ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా నియమించింది. క ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా ఉన్న సమయంలో సందీప్ ఘోష్ పై పలు అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో కోర్టు జోక్యం చేసుకొని.. ఆయనను విధుల నుంచి తప్పించాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించిన విషయం విదితమే. ఇక ఇదే తనను బలి పశువును చేశారంటూ నిందితుడు సంజయ్ రాయ్.. కోర్టుకు విన్నవించుకొన్నాడు. అంతేకాదు.. విధులకు హాజరైన ట్రైయినీ వైద్యురాలు.. రాత్రి 11.00 గంటల సమయంలో సెమినార్ హాల్‌లో విశ్రాంతి తీసుకొనేందుకు వెళ్లింది. ఆ ఉదయానికి ఆమె హత్యాచారానికి గురై విగత జీవిగా మారింది. అయితే సెమినార్ హాల్‌లో సీసీ టీవీ కెమెరాలు లేకపోవడం గమనార్హం.

# చిన్మయ్ కృష్ణ దాస్‌కు మరోసారి నిరాశ

## హైకోర్టులో విచారణకు రాని బెయిల్ పిటిషన్

ఢాకా : బంగ్లాదేశ్ జాతీయ జెండాను అవమానించారంటూ 'దేశద్రోహం' ఆరోపణల కేసును ఎదుర్కొంటున్న 'బంగ్లాదేశ్ సమ్మిళిత్ సనాతని జాగరణ్ జోతె' ప్రతినిధి చిన్మయ్ కృష్ణ దాస్ కు మరోసారి నిరాశ ఎదురైంది. బెయిలు కోరుతూ ఆయన హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ సోమవారం నాడు విచారణకు రాలేదు. వచ్చే వారం విచారణకు వచ్చే అవకాశం ఉందని ఆయన తరఫు న్యాయవాది తెలిపారు. చిన్మయ్ బెయిలు పిటిషన్‌ను చిట్టగాండ్‌లోని దిగువ కోర్టు జనవరి 2న తోసిపుచ్చింది. దీనిపై ఆయన హైకోర్టును ఆశ్రయించారు. కాగా, చిన్మయ్ కృష్ణ దాస్‌కు బెయిలు మంజూరు చేయాలని కోరుతూ జనవరి 12న హైకోర్టులో పిటిషన్ వేశామని, 20న విచారణకు రావాల్సి ఉందని ఆయన తరఫు న్యాయవాది చెప్పారు. అయితే, పెండింగ్ కేసులను సీరియల్ ప్రకారం కోర్టు విచారణ జరుపుతుందని, ఆ ప్రకారం వచ్చే వారం కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇలాంటి కేసులను ఆది, సోమవారాల్లో మాత్రమే హైకోర్టు విచారణ జరుపుతుందని చెప్పారు. ఇస్కాన్' మాజీ ప్రచారకర్తగా ఉన్న చిన్మయ్ దాస్‌ను గత ఏడాది నవంబర్ 25న ఢాకాలోని హజ్రత్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ మరుసటి రోజు కోర్టు ముందు హాజరుపరిచారు. బంగ్లాదేశ్ జాతీయ జెండాను అగౌరవపరిచారంటూ చిన్మయ్‌పై దోశద్రేహం కేసు నమోదు కావడంతో ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. జైలుకు పంపుతూ ఆదేశాలిచ్చింది. దీంతో కోర్టు వెలువల ఉద్రిత్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆయనను విడిచిపెట్టాలంటూ హిందూ అనుకూల వాదులు, ఆయన అనుయాయులు ఆందోళనకు దిగారు. దీంతో వారికి, పోలీసులకు మధ్య ఘర్షణ నెలకొంది. చిన్మయ్ అరెస్టుకు వ్యతిరేకంగా ఢాకా, ఇతర ప్రాంతాల్లో నిరసనలు వెల్లువెత్తాయి.

# దావోస్‌లో ఇద్దరు తెలుగు సిఎంల భేటీ

హైదరాబాద్ : చిత్రలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు లోకేష్, శ్రీధర్ బాబు, కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహననాయుడు ఉన్నారు. మంత్రి శ్రీధర్ బాబు భుజంపై చేతులేసి.. షేక్ హ్యాండ్ ఇస్తున్నారు సీఎం చంద్రబాబు. ఉదయం జ్యూరిచ్ ఎయిర్ పోర్టులో వీళ్ల మీటింగ్ జరిగింది.తెలుగు రాష్ట్రాలకు పెట్టుబడులపై లక్ష్యంగా.. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, అధికారుల బృందం దావోస్ లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరైంది.

# రాహుల్‌గాంధీకి ఊరట

దీంతో రాహుల్.. జార్ఖండ్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఈ విషయంలో జోక్యం చేసుకోవడానికి జార్ఖండ్ కోర్టు నిరాకరించింది. దీంతో రాహుల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. క్రిమినల్ పరువునష్టం కేసుకు సంబంధించి ట్రయల్ కోర్టులో తనపై విచారణను రద్దు చేయాలని క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన దేశ అత్యున్నత న్యాయస్థానం.. ట్రయల్ కోర్టులో ఈ కేసు విచారణపై స్టే విధించింది. ఈ మేరకు జార్ఖండ్ ప్రభుత్వానికి, బీజేపీ నేత నవీన్ ఝాకు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా సమాధానాలు ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది.

# మళ్లీ తెలంగాణలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

దీంతో వాహనదారులు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు వారం రోజుల తర్వాత సోమవారం ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యాయి. హైదరాబాద్ నగర శివార్లతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం ఉదయం వరకు నగర శివార్లలోని మొయినాబాద్‌లో 9.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు కాగా, కుమ్రం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, సంగారెడ్డి, నిర్మల్ జిల్లాల్లో పలు చోట్ల 6.5 డిగ్రీల నుంచి 9 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. రాబోయే మూడు రోజుల పాటు పలు ప్రాంతాల్లో ఈ ఉష్ణోగ్రతలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. 5 నుంచి 10 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఈ మూడు రోజుల్లో పొద్దున్నే పొగమంచు దట్టంగా కురిసే అవకాశం ఉందని, వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు.

# భద్రాద్రి జిల్లాలో విషాద ఘటన

## బోధన చేస్తూ..గుండెపోటుతో టీచర్ హఠాన్మరణం

భద్రాద్రి కొత్తగూడెం : ప్రస్తుతకాలంలో రోజురోజుకీ గుండెపోటు మరణాలు ఎక్కువ అవుతున్నాయి. ఆ వయస్సు..ఈ వయస్సు అనే తేడా లేకుండా..చిన్న పిల్లలు నుంచి పెద్ద వయస్సు వరకు హార్ట్ స్ట్రోక్‌తో మరణిస్తున్నారు..ఇది ఆందోళన కలిగిస్తోంది..ఉరుకుల పరుగుల జీవితం, స్ట్రెస్ ఆహారపు అలవాట్లు ఇవ్వన్నీ గుండెపోటుకు కారణం అవుతున్నాయి..అప్పటి వరకు హుషారుగా పని చేస్తూ..అందరితో కలివిడిగా గడిపిన వారు ఒక్కసారిగా కుప్పకూలి మరణిస్తున్నారు.. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో క్లాస్ రూమ్‌లో పాఠాలు బోధిస్తూ ఉపాధ్యాయుడు పిల్లి రమేష్(44) ఒక్కసారిగా కుప్పకూలి గుండెపోటుతో మరణించాడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు. దీంతో విద్యార్థులు ,తోటి ఉపాధ్యాయులు.. ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. రమేష్ ప్రతి రోజూ ఖమ్మం నుంచి ఇల్లందు ప్రభుత్వ పాఠశాలకు వచ్చి విధులు నిర్వర్తిస్తున్నారు. సోమవారం ఉదయం ఉపాధ్యాయుడు రమేష్ ఎప్పటి లాగానే ఇల్లందుకు చేరుకోగానే చాతిలో కొంచెం నొప్పి అనిపించడంతో.. ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి గ్యాస్ సమస్యకు సంబంధించిన టా÷-లబెట్స్ తీసుకొని వేసుకున్నారు. కాస్త ఉపశమనం అనిపించగానే పాఠశాలకు వెళ్లాడు. పాఠశాలకు వెళ్లి క్లాస్ రూమ్‌లో విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు.తోటి ఉపాధ్యాయులు ఆయన్ను హుటాహుటిన ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి డాక్టర్లు సిపిఆర్ చేసి విశ్వప్రయత్నం చేసినప్పటికీ ప్రాణాలు నిలవలేదు. పరీక్షించిన వైద్యులు ఉపాధ్యాయుడు మృతి చెందాడని తెలపగానే తోటి ఉపాధ్యాయులు , విద్యార్థులు కన్నీటి పర్యంతం అయ్యారు. మృతి చెందిన ఉపాధ్యాయుడు స్కూల్ అసిస్టెంట్ హోదాలో ఫిజిక్స్ బోధిస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# సైఫ్ కేసులో కోర్టులో ఇద్దరు లాయర్ల మధ్య గొడవ

ముంబై : బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి చేసిన వ్యక్తిని ముంబై పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం మధ్యాహ్నం ముంబై మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ముందు నిందితుడిని హాజరుపరిచారు. ఈ సందర్భంగా కోర్టులో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. నిందితుడు షెహజాద్ మహమ్మద్ తరఫున వాదించేందుకు ఇద్దరు లాయర్లు గొడవపడ్డారు. దీంతో న్యాయమూర్తి వారిద్దరి మధ్య సయోధ్య కుదిర్చారు. ఇంతకూ ఏం చేశారంటే.. సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడిచేసిన కేసులో నిందితుడు షరీఫుల్ ఇస్లాం షెహజాద్ మహమ్మద్ రోహిల్లా అమీన్ ఫకీర్ (30)ను ఆదివారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. బంగ్లాదేశ్‌కు చెందిన అతడిని థాణేలో అటవీ ప్రాంతంలో ఉన్న ఒక లేబర్ క్యాంప్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి ముంబైకి తరలించారు. అనంతరం భారీ బందోబస్తు నడుమ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరపరిచారు. నిందితుల బోనులో నిలబడి ఉన్న షెహజాద్‌ను.. పోలీసులపై ఏమైనా ఫిర్యాదులు ఉన్నాయా అంటూ న్యాయమూర్తి ప్రశ్నించారు. దానికి అతడు వ్యతిరేకంగా సమాధానం ఇచ్చాడు. ఈ క్రమంలో షెహజాద్ వద్దకు వెళ్లిన ఓ లాయరు.. అతని తరఫున తాను వాదిస్తానంటూ వకాలత్ పత్రంపై సంతకం చేస్తున్నాడు. అంతలోనే మరో న్యాయవాది కూడా నిందితుని వద్దకు వెళ్లి తాను వకాల్తా పుచ్చుకుంటానంటూ సంబంధిత పత్రాలపై సంతకం కోసం ప్రయత్నించాడు.

# ఏటిసి సెంటర్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలి

**- ఐటిఐ ప్రాంగణంలో ఏటీసీ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, జనవరి 20 ( ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి ఐటిఐ సెంటర్ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఐటిఐ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,6 ట్రేడ్ లతో యువతకు ఉపాధి శిక్షణ అందించేందుకు ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఏటిసి ( అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, జనవరి నెలాఖరులోపు నిర్మాణ పనులు పూర్తి చేసి పరికరాలను అమర్చేందుకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. 6 ట్రేడ్ కోర్సులకు సంబంధించి పరికరాలు ఐటిఐ కు చేరుకున్నాయని, భవన నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే 25 రోజులలో సంబంధిత పరికరాలను ఇన్ స్టాల్ చేసి యువతకు శిక్షణ తరగతులు ప్రారంభించవచ్చని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. చివరి దశలో ఉన్న భవన నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లోఐటిఐ ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# వీధి కుక్కల దాడి...

## బాలుడికి తీవ్ర గాయాలు

- ప్రాణాపాయ స్థితిలో కరీంనగర్‌కు తరలింపు
- ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన



**ఓదెల జనవరి 20 (ది క్రైమ్ న్యూస్.)** ఓదెల మండలం గూడెం గ్రామంలో వీధి కుక్కల దాడి ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. గ్రామానికి చెందిన చిలుక అనూష- అశోక్ దంపతుల కుమారుడు రియాన్ష్ (4 సం ) ఇంటి ముందు ఆడుకుంటున్న సమయంలో వీధి కుక్కలు ఒక్కసారిగా బాలుడు పై దాడి చేయడం జరిగింది. ముఖంపై తీవ్ర గాయాలైన బాలుడు అపస్మారక స్థితికి వెళ్లడంతో హుటాహుటిన కరీంనగర్ లోని శివకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు తరలించారు. బాలుడి ముఖంపై 32 కుట్లు పడ్డాయని , ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని చికిత్స చేసిన డాక్టర్ అశోక్ రెడ్డి తెలిపారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఈ పేద దంపతులు బాలుడు చికిత్సకోసం ఇప్పటికి 1,50,000 రూపాయలు ఖర్చు చేశారు. రెక్కాడితే తే గాని డొక్కాడని మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు. గ్రామంలో ఇంతకుముందు కూడా నలుగురు చిన్నారులు ఇలాగే వీధి కుక్కలు దాడిలో గాయపడ్డారని.. పలువురు అధికారులు నాయకులకు విన్నవించినా కూడా ఎవరూ పట్టించుకోవడం లేదని వీధి కుక్కల నిర్మూలనకు వెంటనే అధికారులు,నాయకులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# విచ్చలవిడిగా ఇసుక దందా.. పట్టించుకోని అధికారులు..

**- లారీలు, ట్రాక్టర్ల ద్వారా భారీగా దందా - సహజ వనరుల దోపిడి ఆగేది ఎప్పుడు?**

**- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్**





**భూపాలపల్లి, జనవరి -20: (ది క్రైమ్ న్యూస్):** టేకుమట్ల, చిట్యాల మండలాల్లో సహజన వనరుల దోపిడీ ఆగేనా? అని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేకుమట్ల మండలం కలికోటపల్లి శివారు మానేరు నుండి చిట్యాల మండలం కల్వపల్లి మానేరు నుండి నిరంతరం రాత్రనక పగలనక ఇసుక దోపిడీ జరుగుతుందని గత ప్రభుత్వంలో లారీల ద్వారా అక్రమ ఇసుక రవాణా జరిగేదని, ప్రస్తుత ప్రభుత్వంలో ట్రాక్టర్ల ద్వారా నిరంతరం ఇసుక అక్రమ రవాణా చేస్తూ కొంత మంది నాయకులు అట్టి ఇసుకను పట్టణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని, ప్రభుత్వాలు మారిన కూడా సహజ వనరుల దోపిడీ ఆగడం లేదని, గతంలో లారీల ద్వారా ఇప్పుడు ట్రాక్టర్ ల ద్వారా తరలించడమేనని ఎద్దేవా చేశారు. ఈ అక్రమ రవాణా ఇదేవిధంగా కొనసాగితే రానున్న రోజుల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయి ప్రజలకు తాగు సాగునీరు దొరకక చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఎదురవుతుందని, ఇప్పటికే చలివాగు పరివాహక ప్రాంతాల్లో బోరు ఎండిపోయి పంటలు పండే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత అక్రమ దందా కొనసాగుతున్న మైనింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి ఈ అక్రమ ఇసుక దందాను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు ఆకునూరి జగన్, గంధం రాజశంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సంపూ నిర్మాణం జాప్యం

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యం పై చర్య తీసుకోండి



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** రామగుండం 20 డివిజన్లో రైల్వే స్టేషన్ ఏరియాలోని భరత్ నగర్, తబితాశ్రమం ప్రాంతం, ఎస్టి కాలనీ ప్రజల కొరకు మంచినీటి సమస్య తీర్చాలని సంపూ నిర్మాణం చేపట్టడం జరిగింది. కానీ కాంట్రాక్టర్ పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనీ, నిర్మాణం ను జాప్యం చేస్తున్నాడనీ అన్నారు. జరిగిన నిర్మాణం లో నాణ్యత పాటించలేదనీ, ఇంత వరకు నీటితో క్యూరింగ్ కూడా చేయలేదనీ వెంటనే నిర్మాణం పూర్తి చేయాలని ఎన్నిసార్లు కోరిన కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడు అని అన్నారు. నెలరోజులుగా పైగా ఇబ్బంది పెడుతున్నారనీ ప్రజలతో కలిసి నల్ల కండువలతో నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి కూడా సిద్ధంగా ఉన్నాము అని అన్నారు. కావున కమిషనర్ ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే కాంట్రాక్టర్ పై చర్య తీసుకుంటూ సంపూ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేపించాలని కోరడం జరుగుతున్నది అని అన్నారు.

# బాడీ డొనేషన్కు కామ్రేడ్ ఉల్లి మొగిలి అంగీకారం

**- మెగిలికి సదాశయ అభినందన పత్రం**

**- అభినందించిన సీపీఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య**

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖని జవహర్ నగర్‌లో నివాసం ఉండే సింగరేణిలోని ఆర్జీ-2 పరిధిలోని ఓసిపి-3లో ఈపీ అపరేటర్ గా పనిచేస్తున్న కామ్రేడ్ ఉల్లి మొగిలి తన మరణానంతరం శరీరాన్ని మెడికల్ కాలేజీకి దానం చేస్తానని సోమవారం స్ఫూర్తిదాయకమైన నిర్ణయం తీసుకున్నారు. గోదావరిఖని గాంధీ చౌక్ చౌరస్తా సమీపంలోని సీఐటీయూ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, సిఐటియూ పెద్దపెల్లి జిల్లా కమిటీ సభ్యులు, ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ గా వ్యవహరిస్తున్న మొగిలి, ప్రజా ఉద్యమాల కోసం కమ్యూనిస్టు పార్టీల ఎర్రజెండా నీడలో చేరి నేటికి 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, తన మరణానంతరం శరీరాన్ని మెడికల్ కాలేజీకి దానం చేస్తానని మొగిలి ప్రకటించారు. ముందుగా మొగిలికి అభినందన పత్రాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, సీఐటీయూ ఆర్జీ -1 బ్రాంచ్ అధ్యక్షుడు ఆరపెల్లి రాజమౌళి చేతుల మీదుగా సదాశయ ఫౌండేషన్ జాతీయ




ప్రధాన కార్యదర్శి ఎం.లింగమూర్తి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, ప్రతినిధులు పంజాల రఘుపతి గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొగిలి తీసుకున్న స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని అభినందించారు. మూఢనమ్మకాలను విడనాడి అవయవలను దానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునచ్చారు. చాలా మంది కమ్యూనిస్టు పార్టీల జాతీయ స్థాయి అగ్రనేతలు మరణానంతరం వారి పార్థివ దేహాలను మెడికల్ కాలేజీలకు అందజేసి స్ఫూర్తిగా నిలిచారని, వారి స్ఫూర్తితో కామ్రేడ్ మొగిలి కూడా మరణానంతరం శరీరాన్ని మెడికల్ కాలేజీకి దానం చేస్తానని ప్రకటించడం అదర్శణీయమన్నారు. ఈ కార్యక్రమంలో రామన్న తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థి



**సుల్తానాబాద్, జనవరి,20( ది క్రైమ్ న్యూస్):** నవంబర్ 7 ,2024 కరీంనగర్ జిల్లాలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన 17 సంవత్సరాల బాలుర స్కేటింగ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఎం సంప్రీత్ ఏడవ తరగతి విద్యార్థి ఈనెల 21,22,23 తేదీలలో హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యం తెలియజేశారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థిని పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసికంగా,శారీరక ఆరోగ్యకరంగా దృఢంగా తయారవుతారని, రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయస్థాయి కి ఎంపిక కావాలని,క్రీడలను ప్రోత్సహించడంలో ఐపీఎస్ పాఠశాల ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్, పాల్గొన్నారు.

# సంపాదకీయం

## దావోస్ పర్యటనలతో సాధించేదేమిటి?

దావోస్‌లో ప్రపంచ పెట్టుబడుల సదస్సుకు ఇరు తెలుగు రాష్ట్రాల సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడులు వెళ్లారు. పెట్టుబడులే లక్ష్యంగా వీరు అడుగులు వేస్తున్నారు. హైదరాబాద్‌కు ఉన్న బ్రాండ్‌తో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది ఆయనకు రెండో పర్యటనగా కలసివస్తుందేమో చూడాలి. చంద్రబాబుకు ప్రపంచంలో సొంత బ్రాండ్ ఇమేజ్ ఉంది. అమరావతి కొత్త రాజధానిగా అవతరించినందున ఆయనకు సానుకూలత కాగలదు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే.. సింగపూర్‌లా రాష్ట్రాలను అభివృద్ది చేసేందుకు స్థానికంగా ఉన్న యువతకు ప్రోత్సాహం ఇవ్వాల్సి ఉంటుంది. స్థానిక వనరులు, స్థానిక యువతను ప్రోత్సహిస్తే ఆదాయవనరులు కూడా పెరగగలవు. కానీ మేక్ ఇన్ ఇండియా అంటున్న ప్రధాని కూడా పెద్ద ఎత్తున ఈ రకమైన ప్రోత్సాహం ఇవ్వడం లేదు. దేశీయంగా యువతకు ఉపాధి కల్పించడానికి బ్యాంకులను ప్రోత్సహించాలి. విరివిగా రుణాలు ఇవ్వాలి. వ్యవసాయం, వ్యవసాయాధిరత పరిశ్రమలు, కోళ్లు, పశువులు, గొర్లు, మేకల పెంపకం వంటి వాటికి అవసరమైతే వడ్డీరహిత రుణాలను ఇవ్వగలగాలి. యువత విదేశాలవైపు చూడకుండా ఉండాలంటే ఇలాంటి స్వయం ఉపాధి రంగాలను ప్రోత్సహించాల్సి ఉంటుంది. విదేశీ కంపెనీలను, పెట్టుబడులను ఆహ్వానించి పెద్ద ఎత్తున ఏదో చేయాలన్న ఆలోచన కూడా సరికాదు. ప్రభుత్వ రంగాన్ని, ఉద్యోగులను కుదించడం, సంక్షేమాన్ని వదిలేసి యూజర్ ఛార్జీలు వసూలు చేయడం ఇలాంటి వాటిని కొత్తగా పాలసీలు, విజన్ పేరుతో అమలు చేసేందుకు ఎపిలో కూటమి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. రెగ్యులేటరీ కమిషన్లు, ప్రైవేటీకరణకు వీలుగా ప్రత్యేక వ్యవస్థలు ఏర్పాటు చేయబోతు న్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వ పాలనలో అన్నిటిలోనూ ప్రపంచబ్యాంకు విధానాలు గోచరిస్తున్నాయన్న విమర్శలు వస్తున్నాయి. స్వర్ణాంధ్ర విజన్ 2047, వివిధ రంగాలపై తీసుకొచ్చిన సుమారు 22 పాలసీల్లో గతంలో ప్రపంచబ్యాంకు ఏదైతే చెప్పిందో వాటిని మళ్లీ వేర్వేరు రూపాల్లో తిరిగి తెస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే అవి ఎలా వున్నా.. స్థానికంగా ఉన్న వనరులతో స్థానిక యువతను ప్రోత్సహించేందుకు ప్రణాళికలు సిద్దం చేయాలి. తక్కువ పెట్టుబడులతో పెద్ద మొత్తంలో ఉపాధికి అవకాశాలను అన్వేషించాలి. విదేశీ పెట్టుబుడులు అనగానే ముఖ్యంగా విద్యుత్, నీటిని వ్యాపారం చేయడం, అడిగిన వారికి భూములు అప్పగించడం, పట్టణ ప్రాంతాల్లో పెద్దపెద్ద వ్యాపార సంస్థలకు అనువుగా అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని సవరించడం, వ్యవసాయంలో యాంత్రీకరణ పెంచడం, ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్యను తగ్గించడం, విదేశీ వ్యాపార సంస్థలకు ఎటువంటి అడ్డంకులూ లేకుండా చేయడం వంటి అంశాలు తునమీదకు వస్తున్నాయి. మరీ ముఖ్యంగా వ్యవసాయ భూములను పారిశ్రామిక ప్రాంతాలుగా మార్చడం, ఆహార పంటల స్థానంలో వాణిజ్య పంటలు పెంచడం, ఆహార ఉత్పత్తులను తగ్గించడం ఇవన్నీ కూడా ఆందోళనకర అంశాలు మారుతున్నాయి. ప్రధానంగా వ్యవసాయ భూములను బలవంతంగా లాక్కుని కార్పోరేట్లకు కట్టబెడు తున్నారు. ఇలాంటి పరిస్థితి పోవాలి. కొత్తగా తీసుకొచ్చే పరిశ్రమలు, పారిశ్రామిక పాలసీల్లో లక్షల మందికి ఉపాధి కల్పన ఉంటుందని పేర్కొంటున్నారు. కానీ ఎక్కడా అలాంటిదేమీ కనిపించడం లేదు. విదేశీ పెట్టుబడులకు దాసోహమంటూ ఇక్కడి వనరులను దోచిపెడుతున్న పాలకులు దేశీయంగా యువత ముందుకు వస్తే మాత్రం..ఓ పైసా వడ్డీకూడా తగ్గించడం లేదు. ఉచిత విద్యుత్ ఇవ్వరు. భూమలు ఇవ్వరు. నీరు ఇవ్వరు. దీనిని బట్టి ప్రపంచీకరణ ప్రభావంతో దేశంలో విదేశీయుల పెత్తనం పెరగిపోవడం ఖాయం. అదే సమయంలో ఉత్పాదకతలో సాంకేతికతను పెంచాల్సి ఉంది. ఆధునీకరణ పేరిట ఇప్పటికే ఉన్న ఉపాధి పోతుంటే కొత్త ఉపాధి వస్తుందని మభ్యపెట్టడం తప్ప మరొకటి కాదు. వ్యవసాయంలో యాంత్రీకరణ, పారిశ్రామిక ఆధునీకరణ అవసరమే. అయితే అది ఉన్న ఉపాధిని దెబ్బతీయకుండా చూసుకోవాలి. సంస్కరణల్లో భాగంగా ఉద్యోగాలను ప్రైవేటుపరం చేయడం ద్వారా ఖర్చును తగ్గించుకోవాలని కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వాలు చూస్తున్నాయి. తమపై భారం లేకుండా చూడాలని చూస్తున్నారు. జీతాలు, పెన్షన్లు తగ్గించుకోవాలన్న క్రమంలో ప్రైవేట్ పెట్టుబడులకు పెద్దపీట వేస్తున్నారు. దావోస్ లాంటి సదస్సులు ఇందుకు వేదికగా మారుతున్నాయి. ప్రభుత్వం ప్రైవేటు ఇండిస్ట్రియల్ పార్కులు తెచ్చి రైతులు నేరుగా వారికి భూములు అప్పగించొచ్చనీ ప్రకటించడమే కాకుండా రాయితీలూ ఇస్తామని ప్రభుత్వం చెబుతున్నది. గతంలో తీసుకొచ్చిన సరళీకరణ విధానాల్లో పారిశ్రామిక అవసరాలకు తగిన విధంగా భూములు కేటాయింపులు జరపాలనేది కీలకమైన షరతు. దీన్ని ఇప్పుడు పాలసీ రూపంలో ముందుకు తీసుకొచ్చారు. అయితే ఇదంతా చేసే బదులు ఎవరికి వారు స్వయం ఉపాధి రంగాన్ని ఎంచుకుంటే బ్యాంకు రుణాలు, నీటి సదుపాయాలు, విద్యుత్ సౌకర్యాలు ఇస్తే దేశీయంగానే చిన్నచిన్న పరిశ్రమలు స్థాపన సులువు కాగలదు. దానికి దావోస్ లాంటి సదస్సులకు వెళ్లడం, వెంపర్లాడడం, బతిమాడం వంటివన్నీ చేయకుండానే లక్ష్యం నెరవేర్చుకోగలం. కేవలం ఉన్న మానవ వనరులను,సహజ వనరులను ఉపయోగించుకుంటే మంచిది. అలాంటి ప్రయత్నాలు మొదలు కావాలి. ఎన్‌డిఎ భాగస్వామిగా ఉన్న చంద్రబాబు లాంటి వారు ఇలాంటి ప్రయత్నాలు చేయాలి. దేశీయంగా రుణాలను ఇచ్చేందుకు పారదర్శక విధానం అమలు కావాలి. తక్కువ వడ్డీలకు రుణాలు ఇచ్చేలా పాలసీలను రూపొందించాలి. అప్పుడే ఉపాధి పెరుగుతుంది. పరిశ్రమలు వస్తాయి. స్వయం ఉపాధి పెరుగుతుంది. ద్రవ్యోల్బణం తగ్గుతుంది. దావోస్ పర్యటనలతో డబ్బు వృధా చేసుకునే బదులు దేశీయ ఆలోచనలతో ముందుకు నడవడం అవసరం.

# పెద్ద ప్రాజెక్టులను గద్దల్లా తన్నుకుపోతున్న కార్పోరేట్లు



### వారికి అనుకూలంగా రాష్ట్రాల్లో ప్రభుత్వ పాలసీలు

### ప్రజల బలిదానాలు, భూ దానాలు అన్నీ వృధా

విశాఖపట్టణం : పెద్దపెద్ద ప్రాజెక్టులను ఎంతో ఉదాత్త ఆశయంతో, ప్రజల బలిదానా లతో, భూముల అప్పగింతతో ప్రారంభించినా..చివరకు అవి కొందరు పెట్టుబడిదారులు గద్దల్లా తన్నుకు పోతున్నారు. చిన్న పుల్లకూడా తీయని వ్యక్తులు వాటికి అధిపతులు అవుతున్నారు. తాజాగా మారిటైం పాలసీ పేరుతో సముద్రతీరం మొత్తం ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే విధానాలను ఎపి పాలకులు రూపొందిస్తున్నారు. ఇప్పటికే పోర్టులు, తీర ప్రాంత రోడ్లు అదానీ చేతుల్లోకి వెళ్లిపోయాయి. ఎంతో పెట్టుబడి లక్ష్యంతో ఏర్పాటు చేసిన గంగవరం పోర్టు కూడా ఆదానీ తన్నేసుకు పోయారు. పెట్టుబడిదారులు సునయాసంగా ప్రభుత్వాలను బుట్టలో వేసుకుని పెట్టిన పరిశ్రమలను తన్నుకు పోతున్నారు. దీంతో వారికి స్థాపక ఖర్చు, కష్టం లేకుండా పోతోంది. ఇక మారిటైం పాలసీ అమలు చేస్తే రాష్ట్రానికి మిగిలేదేమీ లేకపోగా పోర్టులు తీసుకున్నవారి వస్తువులు రవాణా చేసేందుకు సదుపాయాలకు అవసరమైన రాయితీలు కల్పించేందుకు మాత్రమే ఆ పాలసీ ఉపయోగపడే విధంగా ఉంది. లాజిస్టిక్స్ పార్కులు కూడా వీటికి అనుబంధంగానే ఏర్పాటు చేస్తున్నారు. మొత్తంగా రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం చేసేదేమీ కనిపించకపోగా పాలసీల పేరుతో ప్రజల ముక్కుపిండి వసూలు చేయడం, ఉన్న వనరులను కార్పొరేట్లకు కట్టబెట్టడం అనేది సుస్పష్టంగా కనిపిస్తోంది. ÷ూష్ట్రంలో వందకోట్ల పైబడి విలువైన కంపెనీలు ప్రభుత్వ లెక్కల ప్రకారమే 2800కిపైగా ఉన్నాయి. ఒకవైపు కార్పొరేట్లకు రాయితీలు కల్పిస్తూ ప్రజలకు సహజ ఆదాయవనరుగా ఉన్న భూమిని మాత్రం ఎవరి చేతి నుండి వారే నేరుగా కార్పొరేట్ల చేతుల్లో పెట్టే విధంగా చట్టాల్లో మార్పులు తీసుకొస్తున్నారు. 2013 భూసేకరణ చట్టానికి రాష్ట్రంలో 2018లో సవరణలు తీసుకొచ్చారు. అంతకుముందే 2009లో ల్యాండ్ రిఫార్మ్ సవరణ చట్టాన్ని తీసుకొచ్చారు. ఇవి చాలదన్నట్లు ఇటీవల నెగోషియబుల్ పాలసీ తీసుకొచ్చారు. ఇంకొంచం ముందుకెళ్లి రీసెటిల్‌మెంట్ పాలసీని పరిచయం చేస్తున్నారు. ఈ మొత్తం పాలసీలన్నిటిలోనూ భూములను అడిగిన వారికి కోరుకున్నతంత కట్టబెట్టడమే ప్రధానంగా ఉంది. పరిశ్రమలకు అవసరమైన విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన ప్లాంట్లను కూడా ప్రైవేటు భూముల్లోనే ఏర్పాటు చేసేందుకు మరో పాలసీ తీసుకొచ్చారు. దీనికి గ్రీన్ ఎనర్జీ అని పేరు పెట్టారు. పెద్దఎత్తున విద్యుత్ ఉత్పత్తి పెరిగిందని, ఆదా చేస్తున్నామని చెబుతూనే బయట మార్కెట్ నుండి అదనపు ధరకు విద్యుత్ కొనుగోలు చేసి ఆ భారాన్ని ప్రజలపై ట్రూఅప్, ఎఫ్‌పిపిఎస్ఎ పేరుతో వేస్తున్నారు. గత 10 సంవత్సరాల కాలంలో విద్యుత్ ఎ÷-లాంట్లకు రాష్ట్ర వ్యాప్తంగా 1.20 లక్షల ఎకరాలు కట్టబెట్టారు. వాటిని తీసుకున్న వారు మాత్రం తాకట్టు పెట్టి కోట్ల రూపాయలు రుణాలు తీసుకుంటున్నారు. క నీటి అవసరాలు తీర్చే పేరుతో తొలిసారిగా జలవనరుల ప్రాజెక్టుల్లో ప్రైవేటు పెట్టుబడులను ఆహ్వానించినట్లు వాటర్ పాలసీలో పేర్కొన్నారు. నీటి రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేయనున్నారు. ఇప్పుడు విద్యుత్‌లాగే ఇక నీటికి కూడా వినియోగ ఖర్చు ప్రాతిపదికగా డబ్బు వసూలు చేస్తారు. చంద్రబాబునాయుడు తొలిసారి సంస్కరణలు అమలు చేసిన సమయంలో విద్యుత్‌తోపాటు నీటిని కూడా వినియోగ వస్తువుగా మార్చాలనేది కీలకాంశంగా పేర్కొన్నారు. 2008లోనే అన్ని పట్టణ ప్రాంతాల్లో మీటర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని తీర్మానాలు చేయించారు. దాని ఫలితంగా పట్టణ ప్రాంతాల్లో నీటి మీటర్లు బిగించారు. వీటి నిర్వహణ పేరుతో రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేసి నీటి వ్యాపారాన్ని స్థిరీకరించనున్నారు. అంటే ప్రైవేటు వ్యక్తులు కట్టే ప్రాజెక్టులు రైతుల కోసమా వ్యాపారం కోసమా అనేది ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఫుడ్ ప్రాసెసింగ్ పేరుతో నీటిని తక్కువగా వినియోగించే హార్టికల్చర్ సాగును ప్రోత్సహించాలని మరో పాలసీని తీసుకొచ్చారు. ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్ షరతులు అమలు చేసిన శ్రీలంక, బంగ్లాదేశ్ ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలనేది అందులో కీలక షరతు. అలాగే ఆహార ఉత్పత్తులు తగ్గించి ప్రాసెసింగ్‌కు అవసరమైన పంటలు పండించడం షరతుల్లో కీలకమైంది. ఇప్పుడు ఈ షరతునే పాలసీ రూపంలో ముందుకు తీసుకొచ్చారు. దీనివల్ల ఆహార ఉత్పత్తులు తగ్గి ఆహార సంక్షోభం ఏర్పడటం, అది ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించడం అ÷-జ్గ÷ంటైనాతోపాటు అనేక దేశాల్లో ఎదుర్కొన్న ప్రధాన సమస్య. 2017లో తీసుకొచ్చిన ఆధునిక యాంత్రీకరణ విధానం కూడా ప్రపంచబ్యాంకు షరతుల్లో భాగమే. చిన్న కమతాలను తగ్గించి కార్పొరేట్ వ్యవసాయం చేయడం కోసం ఈ షరతును బలవంతంగా రుద్దింది. అభివృద్ధి చెందిన దేశాల్లో అమలవుతున్న ఈ పద్ధతి మనలాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అదీ చిన్న కమతాలున్న చోట సాధ్యం కాదు. చిన్న కమతాలను తగ్గించడమంటే రైతులను, వాటిపై ఆధారపడి బతుకుతున్న వారికీ ఉపాధి లేకుండా చేసి బయటకు తరిమి వేయడమే !ఒకవైపు పెద్దపెద్ద కంపెనీలతో ఉపాధి వస్తుందని చెబుతూనే మరోవైపు ఎవరికివారే ఎంటర్‌ప్రెన్యూర్ అనడం అర్థం కాని విషయంగా మారింది. భవిష్యత్‌లో ఉద్యోగాలు ఎవరికివారే చూసుకోవాలనే విధంగా చెబుతున్నారు. ప్రతిపనికీ యూజర్‌ఛార్జీ వసూలు చేయడం, ప్రతిసేవకూ లెక్కగట్టి ఛార్జీలు వసూలు చేయడం. అందులో భాగంగానే యూజర్ ఛార్జీలు, ఆస్తివిలువ ఆధారిత పన్నులు, వీధిలైట్ల నిర్వహణ ప్రైవేటీకరణ, శానిటేషన్ ఖర్చులు వసూలు చేయడం, తాగునీటికి ఛార్జీలు, డిఅండ్ఓ ట్రేడ్ లైసెన్సులు పెంచడం, కాలనీ అసోసియేషన్లు ఇవన్నీ కూడా సంస్కరణల్లో భాగమే వాటినే ఇప్పుడు కొత్తగా అమలుకు సిద్ధమయ్యారు. ప్రభుత్వం పూర్తిగా తన బాధ్యతల నుండి తప్పుకుని ప్రజలే పాలించుకుని, వారే పన్నులు విధించుకుని వారే నిర్వహించుకునే విధంగా షరతులు పెట్టింది. వాటిని ఇప్పుడు అన్ని పాలసీల్లో అమలు చేస్తున్నారు.

# మోడీకి మైనార్టీ...చంద్రబాబుకు మెజార్టీ

### బాబుకు కలసి వస్తున్న కూటమి ఏర్పాటు

### పురోగతిలో అమరావతి, విశాఖ స్టీల్, పోలవరం


అమరావతి : ఎన్‌డిఎలో భాగస్వామ్యం కావడం, మోడీ అత్తెసరు సీట్లతో గెలవడం ఎపి సిఎం చంద్రబాబుకు కలసి వస్తోంది. అయితే కొంతమేర ఎపి లభాపడుతుందనే చెప్పాలి. అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్ విషయాల్లో ఎపి సిఎం చంద్రబాబు ఆచితూచి అడుగు వేయడం వల్ల కలసివస్తోంది. చంద్రబాబు అవసరం ఉంద ఇకనుక మోడీ కూడా కిక్కురుమనకుండా ఉంటున్నారు. లేకుంటే మోడీ తన విశ్వరూపం చూపేవారు. ఇలా అన్ని రాష్ట్రాలకు మోడీ చేయూతను ఇస్తే ఆయా రాష్ట్రాలు అభివృద్ది చెందగలవు. ఇక్కడ ఆయన తనకు అవసరమున్న మిత్రులకు మాత్రమే అండగా ఉండాలను కోవడం వల్ల మిగతా రాష్ట్రాల్లో వ్యతిరేకత రాగలదు. అయితే కేంద్రంతో చేయి కలిపి నడవడం వల్ల సత్ఫలితాలు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ నిలదొక్కుకుని బలపడాలంటే కేంద్ర సహకారం పూర్తిగా అవసరం. ఈ కారణంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టువిడుపులతో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. కేంద్రానికి బేషరతుగా మద్దతు ఇస్తున్నారు. ఫలితంగా రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ల రూపంలో ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చింది. తాజాగా విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నిలబెట్టడానికి 11 వేల కోట్లకు పైగా ఆర్థిక ప్యాకేజీ ప్రకటించింది. పోలవరం ప్రాజెక్టు కూడా సజావుగా పూర్తికావడానికి అవసరమైన ఆర్థిక సహాయం చేయడానికి కేంద్రం ముందు కు వచ్చింది. ఇటీవలే కేంద్ర బృందంకూడా పర్యటించి ప్రాజెక్టు వివరాలు సేకరించింది. మొత్తంగా ఈ మూడు అంశాలకు సంబంధించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉదారంగా వ్యవహరించారని చెప్పవచ్చు. కేంద్రంలో మోదీ సర్కార్ మూడవ పర్యాయం అధికారం చేపట్టడంలో తెలుగుదేశం పార్టీ మద్దతు కీలకం కావడం వల్ల మాత్రమే ఇది సాధ్యమయ్యిందని చెప్పాలి. లేకుంటే మోడీ ఈ మాత్రం కూడా చేసేవారు కాదు. విశాకను తెగనమ్మడానికి నిర్ణయించుకున్నా ..అనివార్యంగా ప్యాకేజీ ప్రకటించక తప్పలేదు. తనకు అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చంద్రబాబు చాణక్యం ప్రదర్శిస్తున్నారు. గతంలో కేంద్రంతో విభేదించినందున ఏం జరిగిందో ఆయనకు తెలుసు. ఎన్‌డిఎతో విభేదించి బయటకు రావడం వల్ల ఎపిలో అధికారం పోయింది. తెలుగుదేశం పార్టీకి లోక్‌సభలో 16 మంది సభ్యులు ఉన్నారు. ఈ మాత్రం సంఖ్యా బలాన్ని సమకూర్చు కోవడం మోదీ ప్రభుత్వానికి కష్టం కాదు. ఈ వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకునే చంద్రబాబు.. కేంద్ర ప్రభుత్వానికి తన విధేయతను ప్రకటిస్తూ..అనకువగా ఉంటున్నారు. ప్రస్తుతానికి చంద్రబాబు అవసరం ప్రధాని మోదీకి, మోదీ అవసరం చంద్రబాబుకు ఉంది. జనసేనాని, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు బీజేపీ పెద్దలతో సత్సం బంధాలు ఉన్నందున మూడు పార్టీల మధ్య సఖ్యత కూడా ఎపి పురోభివృద్దికి తోడ్పడుతోంది. అందుకే ప్రైవీటీకరించా లనుకున్న విశాఖ ప్లాంట్ విసయంలో మోడీ మనసు మార్చుకున్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి భారీ ఆర్థిక ప్యాకేజీ ప్రకటించడం మోడీకి కూడా లాభించే విషయమే. రాజధాని అమరావతి నిర్మాణం కోసం కూడా కేంద్రం గత బడ్జెట్‌లో ఆర్థిక సాయం అందించింది. భవిష్యత్తులో అమరావతి కూడా హైదరాబాద్ స్థాయిలో కాకపోయినా గ్రీన్ సిటీగా అభివృద్ధి చెందితే ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది.

### 200 నకిలీ నోట్ల చెలామణి రద్దు చేయాలన్న ఆలోచన లేదన్న ఆర్‌బిఐ

ముంబై : ప్రస్తుతం మార్కెట్‌లో 500 మరియు 200 రూపాయల నోట్లు ఎక్కువగా చెలామణిలో ఉన్నాయి. దీనికి సంబంధించి రిజర్వ్ బ్యాంక్ కీలక ప్రకటన చేసింది. ఆర్‌బీఐ నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. మార్కెట్లో నకిలీ 200 రూపాయల నోట్లు వస్తున్నాయని, నకిలీ నోట్లను అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నామని ఆర్బీఐ తెలిపింది. కొందరు 200 రూపాయల నోట్లను రద్దు చేస్తున్నట్లు పుకార్లు సృష్టిస్తున్నారని, అలాంటిదేమి లేదని స్పష్టం చేసింది. ఇలాంటి వార్తలను ప్రజలు నమ్మవద్దని సూచించింది. 2000 రూపాయల నోట్లపై నిషేధం తర్వాత దేశంలో నకిలీ 200, 500 రూపాయల నోట్ల చెలామణి నిరంతరం పెరుగుతోందని ఆర్‌బిఐ తెలిపింది. ఇలాంటి పరిస్థితిని క్యాష్ చేసుకోవడానికి కేటుగాళ్లు రంగంలోకి దిగి నోట్లను రద్దు చేస్తున్నట్లు పుకార్లు సృష్టిస్తున్నారని ఆర్బీఐ తెలిపింది. లావాదేవీల సమయంలో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హెచ్చరించింది. ఇటీవల తెలంగాణలో 200 రూపాయల నోట్లకు కలర్ జిరాక్సులు తీయించి చలామణి చేస్తున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# తీర్చుకుందాం పంచ రుణాలు

మహోత్కృష్టమైన మానవ జన్మ సార్థకం కావాలంటే కొన్ని విధులు పాటించాలి. పెద్దలు చూపిన బాటలో నడుస్తూ, ధర్మ పరిరక్షణకు పాటుపడాలి. కుటుంబ బాధ్యతలు, సామాజిక బాధ్యతలు నిర్వర్తిస్తూనే ఐదు రుణాలు తీర్చుకోవాలని శాస్త్రం చెబుతున్నది అవేంటంటే.. దేవ రుణం: ఇంద్ర, వరుణ, వాయు దేవతల సాయంతో సూర్యుడు భూమిపై వర్షాన్ని కురిపించటం వల్లే పంటలు సమృద్ధిగా పండి, పంటలు రైతు చేతికి అందుతాయి. తద్వారా మనిషి జీవన పోషణ జరుగుతుంది. అందుకే సూర్యుడికి అర్ఘ్యమివ్వడం ద్వారా దేవతల రుణం తీరుతుందని శాస్త్ర వచనం. పితణం: పితృ తర్పణాలు, పిండోదక దానాలు, శ్రాద్ధకర్మలు మొదలైనవి ఆచరించడం ద్వారా, మరణించిన పితృ దేవతల రుణం కొంతైనా తీరుతుంది. అన్నిటినీ మించి పితృదేవతల పేరిట బీదసాదలకు చేసే దానం విశేష ఫలాన్ని ఇస్తుంది. భూత రుణం: నీరు, భూమి, గాలి, ఆకాశం, అగ్ని వంటి పంచభూతాలు కరుణించడం వల్లనే పంటలు పండుతున్నాయి. అందుకే కృతజ్ఞతతో పంచభూతాలను కూడా పూజిస్తాం. పండిన పొలాల్లో పొంగలి మెతుకులు, పసుపు కుంకుమలు చల్లి ఎర్ర గుమ్మడి కాయను పగులకొట్టి దిష్టి తీసే ఆచారం కూడా కొన్నిచోట్ల ఉంది. పశు పక్ష్యాదులు, జంతువులకు గ్రాసం, ఆహారం అందివ్వడం కూడా భూత రుణంలో భాగమే! మనుష్య రుణం: ఇతరుల సహాయ సహకారాలు లేనిదే సమాజంలో జీవనం సాగించలేం. అందుకు కృతజ్ఞతగా పరులకు సాయం చేసి వారి రుణం తీర్చుకోవాలి. నిరుపేదలకు, గురువులకు, సాటి మనుషులకు యథాశక్తి అన్నదానం, వస్త్రదానం, వారి అవసరాలను గుర్తించి సాయం చేయడం వల్ల మనుష్య రుణం తీర్చుకోవచ్చు. రుషి రుణం: సత్ గ్రంథ పఠనం, ఆధ్యాత్మిక సాధన, సనాతన ధర్మ పరిరక్షణ, వేదవిద్యకు సహకారం అందించడం ద్వారా రుషి రుణం తీరుతుంది.



ఆధ్యాత్మికం

# తెలంగాణ రాష్ట్రంలో అర్హులందరికీ రేషన్ కార్డులను ఇవ్వాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం..

- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు.. - కులగణన సర్వేతో ప్రతి ఒక్కరికి లబ్ధి..
- 10 ఏండ్ల పాలనలో బి.ఆర్.ఎస్ ఒక్క కార్డు ఇచ్చిన దాఖలాలు లేవు..
- 12 లక్షల 7 వేల 558 దరఖాస్తుల పెండింగ్ గత బి ఆర్ ఎస్ పార్టీ నిర్వాహకమే..
- రేషన్ కార్డుల విషయం లో ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు..
- అర్హులైన వారి రేషన్ కార్డు తొలగించే ప్రసక్తే లేదు.. - రేషన్ కార్డుల దరఖాస్తులు నిరంతర ప్రక్రియ..
- సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి..
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు





**సుల్తానాబాద్, జనవరి 19( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజున నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి పత్రికా మీడియా సమావేశం ఏర్పాటు చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే . చింతకుంట విజయ రమణ రావు మీడియా సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజల ఆలోచన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళుతుంటే ప్రతిపక్ష టిఆర్ఎస్, బిజెపి,లు ప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కుతున్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో బీ.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క హామీని అమలు పరచలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అడిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందించారని బి.ఆర్.ఎస్ పాలనలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కొత్త కార్డులు అర్హులైన వారందరికీ అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సంక్షేమ పథకాలను అమలు పరుస్తుంటే హరీష్ రావు కేటీఆర్ తెల్లారి లేచింది మొదలు ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరికి తోడు బిజెపి అని అన్నారు. కుటుంబ ఆర్థిక స్థితి గతుల పైన అధికారులు స్వయంగా గ్రామాల్లోకి వచ్చి ఇల్లు ఇల్లు తిరుగుతూ బీసీ ఎస్సీ ఎస్టీ లపై సమగ్ర సర్వే చేస్తున్నారని రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రేషన్ కార్డులో పేరు నమోదులు, తీసివేతలు చేపడుతున్నారని తెలిపారు. 18 లక్షల 515 మంది గతంలో రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకున్నవారు ఉన్నారని 12,07,558 మంది రేషన్ కార్డుల పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు. 10 ఎకరాల లోపు ఉన్న వారికి ఏడున్నర ఎకరాల పుష్కి మూడున్నర ఎకరాల తరి ఉన్న రైతులకు రేషన్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందని దాదాపు పేదలందరికీ రేషన్ కార్డులు అందుతాయి అన్నారు. 12 సంవత్సరాల కాలంగా పెళ్లి అయిన నూతన దంపతులకు రేషన్ కార్డులు అందించిన పాపాన పోలేదని ప్రస్తుతం తాము ఆ దంపతులకు రేషన్ కార్డులను అందిస్తున్నామని పేర్కొన్నారు. జనవరి 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. గగ్గోలు పెడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు రాస్తారోకోలు ధర్నాలు చేస్తుందో తెలియడం లేదని, ఇందిరమ్మ ఇండ్లు రైతులకు భరోసా, రైతు కూలీలకు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున ఏడాదికి రూ.12 వేలు ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు గగ్గోలు పెడుతుందా అర్థం కావడంలేదని అన్నారు. 10 సంవత్సరాల కాలంలో ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు స్థలం ఉన్న ప్రతి ఒక్క నిరుపేదకు అందిస్తామని అనంతరం ప్రభుత్వమే స్వయంగా ఇంటి స్థలం అందించి ఇల్లు నిర్మాణం చేసి ఇస్తుందని తెలిపారు. 29 రాష్ట్రాలలో రైతు కూలీలకు నెలకు ?1000 ఇచ్చిన దాఖలాలు ఏ రాష్ట్రంలో లేవని దేశవ్యాప్తంగా అది ఒక తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నారని పేర్కొన్నారు. రేషన్ కార్డు రాలేదని ఏ ఒక్కరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని గ్రామ సభలలో రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకుంటే అతి త్వరలో రేషన్ కార్డు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగులకు తప్ప ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు వస్తుందని తమ ప్రభుత్వ ప్రజాప్రతినిధుల బాధ్యత అని హామీ ఇచ్చారు. ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి కార్డు అందించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మినుపాల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సారయ్య గౌడ్, సాయిరి మహేందర్, ధన నాయక్ దామోదర్ రావు,వేగోళం అబ్బయ్య గౌడ్,చిలుక సతీష్,చీకట్ల మొండయ్య, కల్లేపల్లి జానీ,పన్నాల రాములు, అమీర్ శెట్టి రాజలింగం, బిరుదు కృష్ణ, ముత్యాల రవీందర్,తిరుపతి, మేకల పోచం, దున్నపోతుల రాజయ్య, ప్రేమ్ చందర్ రావు, రఫీక్, నల్లవెల్లి ప్రభాకర్, గుండా మురళి, గాదాసు రవీందర్, కుమార్ కిషోర్, ఈర్ల శేఖర్, లక్ష్మణ్, శోభ ల తోపాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- ఆత్మీయ సమ్మేళనాలతో బలపడుతున్న అనుబంధాలు
- ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్, జనవరి 19( ది క్రైమ్ న్యూస్):** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలతో అనుబంధాలు మరింత బలపడతాయని పరిచయాలు పెరుగుతాయని తద్వారా స్నేహపూర్వక సంబంధాలు కొనసాగుతాయని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1981 - 82 బ్యాచ్ చెందిన 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మండలంలోని బొంతగుంటపల్లిలోని విజయ ఏసి గార్డెన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే విజయ రమణారావు ముఖ్య అతిథిగా మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులంతా కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం సంతోషంగా ఆనందంగా ఉందని ఇంత మందిని కలుసుకోవడం ఒక మధుర అనుభూతి అంటూ ఆయన అన్నారు. తాను కూడా ఇదే మిత్ర బృందానికి చెందిన వాడిని కావడం, తన పదవ తరగతి పూర్వ మిత్రులతో ఉన్న అనుబంధాన్ని, గతంలో చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు.. పూర్వ విద్యార్థులు అందరూ ఒకచోట కలుసుకోవడం వారి తీపి జ్ఞాపకాలను గతంలో పంచుకున్న ప్రేమలు ఆప్యాయతలను మరోసారి గుర్తు చేసుకున్నారు. ఇంతమందిని ఒకే చోటకు చేర్చడంలో కీలక పాత్ర పోషించిన ఆహ్వాన కమిటీ ప్రతినిధులు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి ,రాజమల్లు, పారుపల్లి వెంకట ఉమాపతి, వాసుదేవ రెడ్డి, అమీర్ శెట్టి తిరుపతి, సి తిరుపతి, బిరుదు సంజీవ్ తదితరులను ప్రత్యేకంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ సమావేశానికి తమకు విద్యా చదువులు నేర్పించిన గురువులను ఆహ్వానించి వారిని కూడా ఘనంగా సన్మానించారు.. ఆహ్వాన కమిటీ ప్రతినిధులను హాజరైన సభ్యులను మెమెంటోళ్లు శాలువాలతో సన్మానించారు. మీ ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ సమత కృష్ణ తదితరులు పాటు ఆహ్వాన కమిటీ ప్రతినిధులు అమ్మిరి శెట్టి మధుమతి శ్రీదేవి రాధాకృష్ణారెడ్డి, రమేష్ రెడ్డి, నర్సింగరావు సాదుల సుగుణాకర్ , నల్ల రవీందర్ ఆది హరి, పూసాల మనోహర్ కొలిపాక సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తిచేయాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి.20(ది క్రైమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మునిసిపాలిటీ కేంద్రంలోని పలు వార్డులు, ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలలోని అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ మరిపెడ మునిసిపల్ కేంద్రంలో పర్యటించి మునిసిపల్ కేంద్రంలో వివిధ వార్డులలో చేపట్టే వివిధ సివిల్ పనులకు సంబందించి అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అందుకు ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు, అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండేలా చూడాలని అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలలోని కిచెన్, డైనింగ్ హాలును పరిశీలించి పనులను త్వరగా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులతో అన్నారు.

# పౌర హక్కులనేత ప్రొఫెసర్ హరగోపాల్ అరెస్టు ఆ ప్రజాస్వామీకం

- రాజ్యాంగ హక్కులను కలారాస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్
- ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందూలాల్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 20(ది క్రైమ్ న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా మైలారం గుట్ట తవ్వకాలకు వ్యతిరేకంగా గ్రామస్తులు చేస్తున్న నిరాహారదీక్ష ప్రారంభోత్సవానికి వెళ్తున్న పౌర హక్కుల సంఘం సీనియర్ నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్, అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ లను అక్రమంగా పోలీసులుఅరెస్ట్ చేయడాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందూలాల్ తీవ్రంగా ఖండించారు.రెవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలు, అణిచివేత లు లేని ప్రజాస్వామ్య పాలన ఏడవ గ్యారెంటీ గా తెలంగాణలో అందిస్తామని చెప్పి డిసెంబర్2023 లో అధికారంలోకి వచ్చి, విచ్చలవిడిగా గ్రానైట్ తవ్వకాలు మొదలు పెట్టి, ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా పర్యావరణాన్ని, భూగర్భజలాలను,పంట లను నాశనం చేసి కార్పొరేట్ శక్తులకు,వ్యాపార లబ్ది కోసం మైలారం గుట్టను తీవ్ర నిర్బంధాల మధ్య కొనసాగిస్తున్నారు. మైలారం గ్రామ ప్రజలు ఈ గుట్ట వ్యతిరేకిస్తూ నిరసన దీక్షలు మొదలు పెడుతుంటే, పోలీసులు గ్రామ ప్రజలను,పౌర హక్కుల సంఘం సీనియర్ నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్, అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ లను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని, లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) తీవ్రంగా ఖండిస్తున్నది.వెంటనే అరెస్ట్ అయిన పౌర హక్కుల నాయకులతో పాటు, గ్రామస్థులను విడుదల చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది.

# ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై కేసు నమోదు..

**జమ్మికుంట జనవరి 20 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మండల పరిధిలోని పాపయ్య పల్లె గ్రామానికి చెందిన రాపెల్లి కుమారస్వామి అను అతడు మార్చి 2022 లో జమ్మికుంటకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడైన మేకల శ్యామ్ సుందర్ వద్ద 5 లక్షల చిట్టి వేసి నెలకు 15000రూ చొప్పున 25 నెలలు ఫోన్పే ద్వారా చెల్లించాడు. 19/01/2025 ఇవ్వమని అడగగ దుర్భాషలాడి, చంపుతానని బెదిరించడాని సదరు బాధితుడు ఫిర్యాదు చేయగా మేకల శ్యామ్ సుందర్ రెడ్డి మీద కేసు నమోదు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు.

# అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ

- తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 20:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, మంజూరు పథకాలు అర్హులైన పేదలకు అందేలా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రామగిరి మండల తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క - కొమరయ్య గౌడ్ అన్నారు. రాష్ట్ర మంత్రి ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని వారన్నారు.అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డు జారీ చేస్తారని, ఇందుకు అధి కారులు గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీలపై సమగ్ర సర్వే చేస్తున్నారన్నారు. దాంతోపాటు ప్రతీ ఒక్కరికి కార్డు ఇవ్వడమే ధ్యేయంగా ప్రభు త్వం ముందుకు పోతుందన్నారు. పేదలందరికీ కార్డులు అందుతాయని, ఈ విష యంలో ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. జనవరి 26 నుంచి ప్రభుత్వం మరో నాలుగు కొత్త పథకాలు కార్యక్రమాలు అమలు చేయనున్నదని, ఇలా అనేక సంక్షేమ పథకాలతో ప్రభుత్వం ముందుకుపోతుంటే పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వ లేదని, అయినా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రజలు నమ్మొద్దని అన్నారు. ప్రస్తుతం కులగణన జాబితా పరిధిలోకి రాని వారు లేదా ఇప్పటికే సమర్పించిన సభ్యుల చేరిక దరఖాస్తు (జాబితాలో లేని వారు) కొత్త రేషన్ కార్డు కోసం రామగిరి మండల పరిధిలోనీ గ్రామాలలో నిర్వహించే గ్రామసభ సమావేశాల్లో తాజా దరఖాస్తులను సమర్పించ వచ్చునని ప్రజలందరూ ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రామగిరి మండల తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క - కొమరయ్య గౌడ్ తెలిపారు.

# ఎన్నికల్లో ఆర్టిజన్లకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చాలి

## - ఒకే శాఖలో రెండు సర్వీసు రూల్స్ హాస్యాస్పదం - బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఒకే శాఖ ఉద్యోగులకు వేరువేరుగా సర్వీసు రూల్సు పెట్టి, ఆర్టిజన్లకు అన్యాయం చేయడం పట్ల పెద్దపల్లి బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.
తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ ఎస్ఈ కార్యాలయం వద్ద సోమవారం ఆర్టిజన్లు చేపట్టిన దీక్షకు సంఘీభావం తెలిపిన ఆయన మాట్లాడుతూ, విద్యుత్తు ఉత్పత్తి, సరఫర, పంపిణీ తదితర కీలకమైన విభాగాల్లో విద్యుత్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న ఆర్టిజన్లను ప్రభుత్వం ధగా చేస్తోందని మండిపడ్డారు. రెండు సర్వీస్ రూల్స్ పెట్టి విద్యుత్ ఉద్యోగులకు ఒక తీరుగా, ఆర్టిజన్లకు మరొక తీరుగా వేతనాలు చెల్లించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. పర్మనెంటు ఉద్యోగులకు సౌకర్యాలు, హక్కులు, ప్రమోషన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పిస్తున్నారనన్న ఆయన ఆర్టిజన్స్ విషయంలో ఆ రూల్సు ఎందుకు పాటించడం లేదని ప్రశ్నించారు. ఆర్టిజన్లను విద్యుత్ ఉద్యోగుల రూల్సులో చేర్చి కన్వర్షన్ చేయాలని గుజ్జుల డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ఆర్టిజన్స్ అందరినీ కన్వర్షన్ చేసి వారి విద్య అర్హతకు అనుగుణంగా ఉద్యోగాలు కల్పిస్తామని చేసిన వాగ్దానాన్ని నిలుపుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా ఆర్టిజన్స్ సమస్యలను పరిష్కరించకుండా దాటేసే ధోరణి ప్రదర్శించడం సరైనది కాదని, ఇప్పటికైనా ఆర్టిజన్స్ జేఏసీ నాయకత్వంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గుజ్జుల డిమాండ్ చేశారు. ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమానికి అండగా ఉంటామని గుజ్జుల స్పష్టం చేశారు. ఈ దీక్షలో టివిఏసి జాక్ చైర్మన్ మల్లారి కిషన్ రెడ్డి, కన్వీనర్ మట్ట రాజు, కో చైర్మన్లు దుర్గం విశ్వనాథ్, శ్రీనివాస్ రెడ్డి, ఎల్లయ్య, కో కన్వీనర్లు రఘు, సందీప్, కొశాధికారి దేవేందర్, రవి, సతీష్ రెడ్డి, శ్రీనివాస్, కృష్ణ, శరత్, రాజబాబు, సుమన్, నరసన్న, రాజేందర్, శేఖర్, యూసుఫ్, శ్రీకాంత్, నరేష్, కుమార్, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం జోన్ స్థాయి లాంగ్ టెన్నిస్ పోటీలు ప్రారంభం





**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీల కోసం క్రీడాకారుల ఎంపికకై కాళేశ్వరం జోన్ స్థాయి లాంగ్ టెన్నిస్ పోటీలను రామగుండం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ సోమవారం పోలీస్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొనాల్సి ఉంటుందని, క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, క్రీడల్లో ఎంత ప్రతిభ కనబరిచారో అనేది ముఖ్యమని అన్నారు. క్రీడల ద్వారా మీ శారీరక దారుఢ్యం పెరగడంతోపాటు, పనిఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా ఉంటారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇక్కడ ఉత్తమ ప్రతిభ కనబరిచి కాళేశ్వరం జోన్ తరుపున రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని అక్కడ కూడా కాళేశ్వరం జోన్‌కు అత్యధిక పతకాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, ఎఆర్ ఎసిపిలు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, సంపత్, ములుగు ఆర్ఐ సంతోష్, ఫిజికల్ డైరెక్టర్స్ శ్రీనివాస్, విజయ్ కుమార్, జోన్ పరిధిలోని లాంగ్ టెన్నిస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా 4వ మహాసభలు జయప్రదం చేయాలి

## - ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మహాసభల కరపత్రం ఆవిష్కరణ




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా 4 వ మహాసభలు జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ పిలుపునిచ్చారు. సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా 4 వ మహాసభల కరపత్రాలు పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా 4వ మహాసభలు గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఫిబ్రవరి 7,8 తేదీలలో జరుగబోతున్నాయి. ఈ మహాసభల్లో దేశవ్యాప్తంగా విద్యారంగంలో వస్తున్న మార్పులు, పాలక వర్గాలు అవలంభిస్తున్న విధానాలపై 2 రోజుల పాటు చర్చించి భవిష్యత్తు కార్యక్రమం రూపకల్పన చేయడానికి మహాసభలు వేదిక కాబోతున్నాయి. కావున విద్యార్థులు, మేధావులు విద్యాసంస్థల యాజమాన్యులు, వ్యాపారస్తులు ప్రతి ఒక్కరు ఈ మహాసభల విజయ వంతానికి ఆర్థిక, హార్ధిక సహకారాలు అందించాలని కోరారు. భారత విద్యార్థి ఫెడరేషన్ కేరళలోని త్రివేంద్రంలో 1970లో ఆవిర్భవించినాటి నుండి నేటి వరకు విద్యారంగంలో శాస్త్రీయ మార్పులకు విద్యవ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేస్తూ పాలక వర్గాలు అవలంభిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యారంగ అభివృద్ధికై దశల వారిగా జిల్లాలో ఉద్యమాలు నిర్మించి సమస్యల పరిష్కారానికై తనదైన శైలిలో నినాదించిందన్నారు. విద్యారంగానికి సరైన ప్రాధాన్యత, బడ్జెట్ కేటాయింపులు లేక విద్యారంగం మరింత సంక్షోభంలో కూరుకుపోయి తిరోగమన దారి పట్టింది. సమయానికి అందాల్సిన స్కాలర్షిప్లు, రియంబర్స్మెంట్ అందక తక్కువ బడ్జెట్ కేటాయింపుల వల్ల ఖాళీలు పూరించక, ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో విద్యావ్యవస్థ పూర్తిగా దివాలా తీసిందని, కస్తూర్బాలు, మోడల్ స్కూల్స్, గురుకులాల్లో ఎక్కడ సరైన సౌకర్యాలు, రెగ్యులర్ సిబ్బంది సొంత భవనాలు లేక కొట్టుమిట్టాడుతున్నాయని అన్నారు. సంక్షేమ హాస్టల్లో శిథిలావస్థ భవనాల్లో గొర్రెల మందల్లా విద్యార్థులు మగ్గుతున్నారు. పౌష్టిక ఆహారం లేక రక్త హీనతబారిన పడి అనారోగ్య పాలవుతున్నారు. ఈ తరుణంలో జరిగే ఈ మహాసభలో సంక్షేమ హాస్టల్స్ కు పక్క భవనాలు నిర్మించాలని, మిస్కా స్మార్ట్ ఛార్జింగ్ పెంచి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం జూనియర్ కళాశాల మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని, ముఖ్యమైనటువంటి పలు తీర్మానాలు చేయబోతున్నట్లు కావున ఇట్టి మహాసభలు జయప్రదానికి విద్యార్థులు మేధావులు విద్యాసంస్థల యాజమాన్యాలు వ్యాపారస్తులు ప్రతి ఒక్కరు ఈ మహాసభల జయప్రదాయానికి హార్థిక ఆర్థిక సహాయ సహకారాలు అందించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్నకొండ ఆదిత్య, అంబాల శశాంక్, అశ్వంత్, రాజ్ కుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

# జనవరి 21న త్రాగు నీటి సరఫరా నిలిపివేత

## - ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ కే.పూర్ణ చందర్

**పెద్దపల్లి, జనవరి 20 ( ది క్రైమ్ న్యూస్) :** పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్ పట్టణాలు, పెద్దపల్లి , శ్రీరాంపూర్, జూలపల్లి , ఓదెల, ఎలిగేడు, సుల్తానాబాద్ మండలాలు, పాలకుర్తి మండలంలోని కొన్ని గ్రామాలలోజనవరి 21న త్రాగునీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ కే.పూర్ణ చందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్గంలోని ముర్మురు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద సంపు పైప్ లైన్ నిర్వహణ పనులు నిమిత్తం జనవరి 21న త్రాగునీటి సరఫరా నిలిపి వేస్తున్నామని, దీనివల్ల పెద్దపల్లి మున్సిపాలిటీ, పెద్దపల్లి శ్రీరాంపూర్ మండలాలు, ఓదెల మండలంలోని కొంత భాగానికి త్రాగునీటి సరఫరా ఆగిపోతుందని, ప్రజలు దీనిని గమనించాలని ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ తెలిపారు.

# ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న స్కీములను పారదర్శకంగా చేపట్టాలి

## - ఆ స్కీములు సక్సెస్ అయ్యేనా?
## - జాడి శ్రీశైలం నేతకాని సంఘం భూపాలపల్లి నాయకులు



**భూపాలపల్లి, జనవరి - 20:(ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న స్కీం లలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు అందరికీ సంక్షేమ పథకాల్లో లబ్ధిషేకూరేలా స్కీములను పారదర్శకంగా చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా నేతకాని సంఘం నాయకులు జాడి శ్రీశైలం అన్నారు. ఈనెల 26 రిపబ్లిక్ డే ను పురస్కరించుకుని రైతు భరోసా,ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు వంటి కార్యక్రమాలు చేపట్టనున్నారని రాష్ట్ర ప్రజానీకానికి తెలిసిందే! గ్రామసభలు ఏర్పాటు చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని, భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12 వేల చొప్పున మొదటి విడత 6000 చొప్పున ఈనెల జనవరి 26వ రోజున కూలి రైతుల అకౌంట్లో జమ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ఉద్యోగులను ఆగ మేఘాల మీద సర్వేలు చేపట్టాలని, ప్రభుత్వ కార్యాలయాలలో చేయవలసిన పనులను పక్కనపెట్టి కూడా సర్వేలు చేయిస్తున్నారు. ఆత్మీయ భరోసాలో భాగంగా మగవారి అకౌంట్లో కాకుండా ఆడవారి అకౌంట్లో వేస్తామని చెప్పడం, అలానే అయితే ఇంట్లో ఆడమనిషి లేకపోతే ఎవరి అకౌంట్లో వేస్తారని, అలాంటప్పుడు ఆ నిరుపేద కుటుంబాలు స్కీములకు అనర్హులైన?అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆడ, మగ తేడా లేకుండా వారి అకౌంట్లో జమ చేయాలని, ప్రభుత్వం ఇలాంటి తప్పిదాలు చేయడం వల్లనే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పైన వ్యతిరేకత వస్తుందన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తాం

## - కాళేశ్వరం నూతన ఎస్సై జి.తమషా రెడ్డి





**కాళేశ్వరం జనవరి 20 ( ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహాదేవపూర్ మండలం కాళేశ్వరం పోలీసు స్టేషన్ లో రౌడీషీటర్లు, అనుమానిత వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎవరి ప్రోద్భలంతో ఎలాంటి నేరాలకు, గ్రూపు తగాదాలకు పాల్పడవద్దని రౌడీషీటర్లకు సూచించారు. భవిష్యత్తులో నేరాలకు పాల్పడితే, చట్టం ప్రకారం జీవితాంతం జైలులోనే గడపాల్సి వస్తుంది అని హెచ్చరించారు.కౌన్సెలింగ్ నిర్వహించడం యొక్క లక్ష్యం మీ నేర ప్రవృత్తిని వదిలించుకుని, మీ కుటుంబ సభ్యులతో మంచి జీవనోపాధిని ఏర్పరచుకోవడం మరియు మీ ప్రవర్తనను మెరుగుపరచడం అని ఎస్సై తమషారెడ్డి సూచించారు. రౌడీషీటర్లు తాత్కలిక ఆనందాలకు పాల్పడి నేరస్తులుగా మారవద్దని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ప్రత్యేక బృందం మిమ్మల్ని మీ కార్యకలాపాలపై నిఘా ఉంచుతుందని ఎస్సై హెచ్చరించారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

## - అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో నిర్వహించు గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత కలెక్టరేట్ లోని గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు.గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. గణతంత్ర వేడుకల డయాస్, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు. ఏఎన్ఎం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే శిభిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.ముఖ్య అతిథి గా జిల్లా కలెక్టర్ అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా అందజేయాలని అన్నారు. గణతంత్ర వేడుకల అవసరమైన మేర త్రాగు నీటి క్యాన్లు ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు మున్సిపల్ కమిషనర్ సమన్వయంతో ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ప్రాదాన్యత అంశాలకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.గణతంత్ర దినోత్సవ వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాల కోసం పాఠశాల విద్యార్థులను తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని వారికి అవసరమైన ఏర్పాట్లను పెద్దపెల్లి తహసిల్దార్ తో సమన్వయం చేసుకుంటూ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ విద్యాశాఖ అధికారికి సూచించారు.గణతంత్ర వేడుకల సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలని, విద్యుత్ సరఫరా ఇబ్బందులు రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది ప్రశంసా పత్రాలు అందజేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అదనపు కలెక్టర్ తెలిపారు.జనవరి 26 నుంచి ప్రభుత్వం అమలు చేసే 4 కార్యక్రమాల లబ్ధిదారులకు ప్రోసిడింగ్స్ పంపిణీ కొరకు వేడుకల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ట్రాఫిక్ రూల్స్ నియమాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**పెద్దపల్లి, జనవరి 20 ( ది క్రైమ్ న్యూస్):** విద్యార్థి దశలోనే ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన అవసరమని రోడ్ భద్రత వారోత్సవాల సందర్భంగా పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి లోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డుపై నడవడం, పాదచారుల సిగ్నల్ వంటి వాటి గురించి విద్యార్థులకు వివరించారు. హెల్మెట్ ధరించడం, ట్రిపుల్ రైడింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం వంటి వాటి వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు.వాహనాలు నడిపే ప్రతిఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో, నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. నేటి సమాజంలో పెరుగుతున్న ఆధునికతతోపాటు సైబర్ క్రైంలు, మోసాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తెలిపారు.విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పొందే అవకాశం ఉంటుందని దీని వల్ల ఆ విద్యార్థి పెరిగి పెద్దయిన తరువాత ట్రాఫిక్ నిబంధనలు పాటించినట్లయితే భవిష్యత్లో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ జాహెద్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు

# రసమయి ఏక్ నెంబర్ అవినీతిపరుడనే ప్రజలు ఓడించారు

## - సిగ్గు శరం ఉంటే ఆ షాడో ఎమ్మెల్యే ఎవరో పేరు చెప్పు రసమయి ఇట్లు: తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ



**తిమ్మాపూర్ ( ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులపై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అసత్య ఆరోపణలు చేశాడంటూ తిమ్మాపూర్ కాంగ్రెస్ నాయకులు సోమవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి మాట్లాడుతూ.... మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మీటింగ్ లు పెట్టినప్పుడల్లా షాడో ఎమ్మెల్యేతో కలిపి నియోజకవర్గానికి ఇద్దరు ఎమ్మెల్యేలు అంటూ ఆ షాడో ఎమ్మెల్యే చేతిలో కవ్వంపల్లి సత్యనారాయణ కీలుబోమ్మ అని విమర్శలు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు.రసమయికి సిగ్గు శరం ఉంటే నీతిగల నాయకుడైతే ఆ షాడో ఎమ్మెల్యే ఎవరో పేరు చెప్పి విమర్శించాలని హితువు పలికారు. రసమయి నంబరేక్ అవినీతి పరుడని అర్థమయ్యే ప్రజలు కవ్వంపల్లిని ఎమ్మెల్యేగా గెలిపించారని ఇది జీర్ణించుకోలేక కవ్వంపల్లిని 2నెంబర్ అవినీతి పరుడంటూ లేనిపోని నిందలు వెస్తున్నాడని ఎద్దేవా చేశారు.అసలు రసమయి దగ్గరున్న నాయకులకు ఒకప్పుడు ఏమీలేదని ఇప్పుడు వాళ్ళకు డబుల్ బిల్డింగ్ లు, కార్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. రసమయి చుట్టూ ఉన్నవాళ్ళు ఎవరన్నా ఉద్యమంలో పాల్గొన్నవారు ఉన్నారా అని ఉద్యమంలో లేనోళ్లను పక్కన పెట్టుకోని వాళ్ళ దగ్గర డబ్బులు తీసుకుని పదవులు అమ్ముకున్న నీ చరిత్ర తెలువనోడు ఎవడన్నా ఉన్నడా అని రసమయిని ప్రశ్నించారు. నిరుపేదల జీవితాలను మెరుగుపరచెందుకు రేషన్ కార్డులు, ఇళ్ల పథకాల ప్రక్రియను ప్రారంభం దశలోనే రసమయి అడ్డుకోవడానికి తమ కార్యకర్తలకు పిలుపునివ్వడం దురుద్దేశపూరితంగా కనిపించదా అంటూ రమణారెడ్డి ప్రశ్నించారు. మొగిలిపాలెం గ్రామంలో నీ నాయకులు వేలకు వేలు లంచాలు తీసుకుంటే ఆ సమస్యను తానే పరిష్కరించానని దీనిని ఆధారాలతో బయటపెడతానని సవాల్ చేశారు . గత పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో ఒక్క గ్రామ సభను కూడా నిర్వహించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించే గ్రామ సభలకు ఎవరైనా అడ్డుపడితే ప్రజల హక్కుల మీద దాడి చేసినట్టేనని పేర్కొంటూ నియోజక వర్గంలోని నిర్వహించే గ్రామ సభలను విజయవంతం చేయడానికి తమ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. మీ అవినీతి, అక్రమాల చరిత్రను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల రుద్దుతూ ఇంకోసారి ఉద్దేశపూర్వకంగా ఎమ్మెల్యే కవ్వంపల్లిపై విమర్శలు చేస్తే నియోజకవర్గంలో నుండి తరిమి తరిమి కొడతామని రసమయిని హెచ్చరించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస రావు, గోపు మల్లారెడ్డి, బండారి రమేశ్, రెడ్డిగాని రాజు, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, బూదారపు శ్రీనివాస్, ఎండీ హసన్, మార్క నర్సయ్య, పోలు రమేశ్, గోదారి శెట్టిబాబు, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి,ఆషిఖ్ పాషా, పెంట వినోద్, ఎండీ రజాక్, తాళ్లపల్లి శ్రీనివాస్, అలువాల కుమార్, దుర్గాప్రసాద్, మాచర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన ఉప్పల్

## - ముఖ్య అతిథిగా సి ఐ హరికృష్ణ





**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ బాయ్స్ హై స్కూల్ లో గత వారం రోజులుగా జరుగుతున్న క్రికెట్ పోటీల్లో ఉప్పల్ టీమ్ విజేతగా నిలిచింది. పోతిరెడ్డి మోహన్ మరియు మాడిశెట్టి కనకలక్ష్మి స్మారకార్థం ఈ క్రికెట్ పోటీలకు ప్రథమ బహుమతిగా 20,000 రూపాయలను కీ,శే మోహన్ కుమారుడు పోతిరెడ్డి నవీన్ గారు విజేతలకు అందజేశారు. ద్వితీయ బహుమతిగా 10,000 రూపాయలను మాడిశెట్టి కనకలక్ష్మీ కుమారుడు రమేష్ గారు అందజేశారు. కమలాపూర్ హరికృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. యువత క్రీడల్లో రాణించాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ గ్రామస్తులు పోటీని వీక్షించేందుకు క్రీడాకారులు, అభిమానులు తరలివచ్చి ఉత్సాహపరిచారు. విజేతలుగా నిలిచిన ఉప్పల్ జట్టుకు.

# గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి

## - జమ్మికుంట తహసిల్దార్ గట్ల రమేష్ బాబు



**జమ్మికుంట జనవరి 20 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకముగా చేపట్టిన రైతు బరోసా, ఇందిరమ్మ ఆత్మీయ బరోసా, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,వాటిలో అర్హులు, అనర్హులు జాబితా తయారు చేసి నేటి నుండి మూడు రోజుల పాటు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు, కావున ఈ సదవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా దరఖాస్తుదారులను జమ్మికుంట తాహసిల్దార్ రమేష్ బాబు ఒక ప్రకటనలో కోరారు.

# సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ రికవరీ



**కాళేశ్వరం జనవరి 20 ( ది క్రైమ్ న్యూస్):** కాళేశ్వరం గ్రామానికి చెందిన సల్ల వసుమతి అనే బాధితురాలు తన యొక్క సాంసంగ్ ఎం 32 ఫోనును కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకోవడం జరిగింది. బాధితురాలు కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా వెంటనే కాళేశ్వరం పోలీస్ వారు ఫిర్యాదును తీసుకొని సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఐ ఎం ఈ ఐ నెంబర్ను బ్లాక్ చేసి, హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ఫోను ఉన్నట్లు గుర్తించి ఫోను రికవరీ చేసి బాధితురాలికి పోను ను ఎస్ఐ తమాషా రెడ్డి మరియు వారి సిబ్బంది అప్పగించడం జరిగింది. పోయిన సెల్ ఫోన్ దొరకడంతో హర్షం వ్యక్తం చేసిన బాధితురాలు .ఈ విధంగానే కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో 20-25 ఫోన్లను రికవరీ చేసి బాదితులకు అప్పగించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

# అనారోగ్యంతో విద్యార్థిని మృతి...



**జమ్మికుంట జనవరి 20 (ది క్రైమ్ న్యూస్):** జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లిలో పదవ తరగతి చదువుతున్న కుమారి పల్లె సంజన అనే విద్యార్థిని అనారోగ్యముతో మృతి చెందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జారినాఅంజుమ్ తెలియజేశారు. గత పదిహేను రోజులుగా అనారోగ్యం వలన వైద్య చికత్సలు పొందుతూ తీవ్ర అనారోగ్యానికి గురియై నిన్న హన్మకొండలోని ఓ ఆసుపత్రిలో మరణించినదని, వారి కుటుంబ సభ్యులకు పాఠశాల తరుపున ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి

- ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26 నుండి నాలుగు ప్రభుత్వ పథకాలు
- ప్రజా ప్రభుత్వంలో దళారి వ్యవస్థకు అవకాశం లేదు.
- పథకాల అమలు పేరిట డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాము.
- మరల దరఖాస్తుల స్వీకరణ అవకాశాన్ని వినియోగించుకోండి...
- హుజురబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్

**హుజురాబాద్ జనవరి 20 (ది క్రైమ్ న్యూస్):** ఈనెల 26న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే నాలుగు ప్రభుత్వ పథకాలను హుజురాబాద్ నియోజకవర్గంలోని లబ్దిదారులు సద్వినియోగ పరుచు కోవాలని, అలాగే ప్రభుత్వ పథకాలకు సంబంధించి దళారి వ్యవస్థ ఉండబోదని,ప్రజా ప్రభుత్వంలో పథకాల అమలుపేరిట ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వారిపట్ల కఠినమైన చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు.కొన్నేలుగా జారికాని కొత్త రేషన్ కార్డులు ఈనెల 26 నుండి జారీ అవుతాయని ఈ నాలుగు ప్రభుత్వ పథకాలకు సంబంధించి మంగళవారం రోజున ప్రతి గ్రామంలో గ్రామ సభలు, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ పరిధిలో వార్డు సభలు అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇదివరకు పేర్లు నమోదు కానీ వారు అధికారులు గ్రామానికి, వార్డుకు వచ్చినప్పుడు వారికి సంబంధించిన పత్రాలను లబ్ధిదారులు అందించి మరల నమోదు చేసుకోవాలని సూచించారు.నాలుగు ప్రభుత్వ పథకాల్లో భాగంగా రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళు ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, రైతు భరోసా పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు సహాయం చేయాలని కోరారు.



# గ్రామ సభల నిర్వహణపై అధికారులతో
# కలెక్టర్ సమీక్ష సమావేశం...

- గ్రామ సభలను ఖచ్చితంగా షెడ్యుల్ ప్రకారం నిర్వహించాలి..
- గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి.
- లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ.
- అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం..
- అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి.
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 20(ది క్రైమ్ న్యూస్):** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి తో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) పై ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యుల్ వారీగా ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని, ఎక్కడ కూడా నిర్లక్ష్యాని తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. గ్రామ సభలలో ఫ్లెక్సీ లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో అర్హుల జాబితాను ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్ లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, గ్రామ సభలలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, గ్రామ సభలను ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో నిర్వహించాలని, గ్రామ సభలకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలలో లబ్దిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని, అభ్యంతరాలుంటే దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఎలాంటి అపోహలు తలెత్తకుండా ప్రజలకు స్పష్టంగా వివరించాలని, ఈ మొత్తం సంక్షేమ పథకాల రోజు వారీ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిపిఓ హరిప్రసాద్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, ఇతర జిల్లా ప్రత్యేక అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# కరీంపేట బాలవికాస కేంద్రానికి
# మంజూరైన బోరుబావి



**శంకరపట్నం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కరీంపేటలో గతంలో నీటి శుద్ధి చేసే బాలవికాస కేంద్రాన్ని ఏర్పాటు చేయగా దానికి కావాల్సిన నీటి కొరత ఉండడంతో త్రాగునీటికి ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు సమస్యను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లడంతో నీటి శుద్ధి కేంద్రానికి నీటి సరఫరాకు అంతరాయం లేకుండా ఉండేందుకు వెంటనే బోరు బావిని ఎమ్మెల్యే కవ్వంపల్లి మంజూరు చేసినట్లు టిపిసిసి సభ్యుడు మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. దీనికి సంబంధించి సోమవారం బోరు వేయగా గ్రామానికి శుద్ధ జల సమస్య తీరిపోవడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బసవయ్య గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎగ్గని రమేష్, మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతం కుమారస్వామి, ఆడెపు దశరథం,ఆడెపు దామోదర్, గాండ్ల రాజయ్య, గోపి రాజమల్లు చింతం రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాలు





**కాటారం, జనవరి -20:(ది క్రైమ్ న్యూస్):** జాతీయ రహదారి భద్రత సమావేశాల దృష్ట్యా కాటారం పోలీస్ స్టేషన్లో సోమవారం కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, సీఐ నాగార్జున రావు, ఎస్సై మ్యాక అభినవ్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి అదనపు ప్రయాణికులను ఎక్కించకూడదని , ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని ,డ్రైవర్ల అందరికీ లైసెన్సులు తప్పనిసరిగా ఉండాలని,డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర అంశాలపై వివరించారు. పోలీస్ స్టేషన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ఆటోలతో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లతోపాటు పోలీస్ అధికారులు ట్రైనింగ్ ఎస్సై హేమలత, సిఆర్పిఎఫ్, స్టేషన్ పోలీసులు, పాల్గొన్నారు.

# శృంగేరి పీఠాధిపతుల
# ఆధ్వర్యంలో కుంభాభిషేకం





**కాళేశ్వరం జనవరి 20 ( ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరంలోతేదీ 7.2.2025 నుండి 9.2.2025 వరకు కుంభాభిషేకం మరియు తేదీ 15.05.2025 నుండి 26.05.2025 వరకు సరస్వతి నది పుష్కరాలు నిర్వహించుట కొరకు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ఐ.టి శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు,రెవెన్యూ ఎండోమెంట్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు దేవాదాయ శాఖ కమీషనర్ ఆదేశముల ప్రకారం శృంగేరి పీఠాధిపతులను ఆహ్వానించుటకు మరియు వారి ఆశీస్సులు తీసుకొనుటకు దేవాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమీషనర్ ఆధ్వర్యంలో అధికారులు, అర్చకులు బళ్లారి లోని శృంగేరి మఠం వెళ్లి ఆలయ సాంప్రదాయం ప్రకారం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి తీర్థ స్వామి వారిని దర్శించుకొని వారిని కుంభాభిషేకము మరియు సరస్వది నది పుష్కరాల ఆహ్వానం అందజేసి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎం,రామకృష్ణ రావు రీజనల్ జాయింట్ కమిషనర్, శ్రీ గోవింద హరి ప్రత్యేక ఆహ్వానితులు మరియు కాళేశ్వరం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎండపల్లి మారుతి, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, ఉప ప్రధానార్చకులు పనకంటి పనింద్ర శర్మ, వేద పారాయణ దారు పరిమి హరి సుబ్రహ్మణ్య శర్మ పాల్గొన్నారు.

# శారీరక శ్రమ చేయడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది

## •ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్





**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జనవరి.20 (ది క్రైమ్ న్యూస్):** శారీరక శ్రమ చేయడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ అన్నారు. సోమవారం నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో 18 మరియు 20వ తేదీలలో మహబూబాబాద్ పట్టణంలోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబాద్ క్రీడ ప్రాంగణంలో నిర్వహించిన బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ గెలుపొందిన యువతకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బి మురళి నాయక్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన దైనందిక జీవితంలో ఆటలాడడం అలవర్చుకోవాలని అప్పుడు మాత్రమే శారీరకంగా దృఢంగా వ్యక్తులు తయారవుతారని శారీరక శ్రమ చేయకుంటే ఆరోగ్యం అనేక అనారోగ్యాలకు దారి తీయడానికి అవకాశం ఉంటుందని కావున ప్రతి దైనందిన జీవితంలో కొన్ని గంటలు ఆటలకు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర మరియు చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షులు అచ్చ సుజిత్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మానస వికలాంగులకు అన్నదానం చేసిన దంపతులు





**సుల్తానాబాద్, జనవరి 20( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో ఉన్న వారికి సోమవారం వనజ - వెంకటరమణ దంపతులు అన్నదానం చేశారు.. సుల్తానాబాద్ లోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో ఉంటున్న వికలాంగులకు వీరు అన్నదానం చేసి వారికి ఆశీస్సులు అందజేశారు వెంకటరమణ వనజా దంపతుల కుమార్తె స్రవంతి నాగేంద్రబాబుల వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని మానసిక వికలాంగులకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు ఇలా ప్రతి ఒక్కరు తమ పెళ్లిరోజు, పుట్టినరోజు సందర్భాలను పురస్కరించుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు అయిన శ్రీరంగం నల్లాన్ చక్రవర్తుల వనజ ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు కూకట్ల నాగరాజు కందునూరి కుమార్, భాగ్యలక్ష్మి, సదయ్య సతీష్ శ్రీను, గజ బింకర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 20(ది క్రైమ్ న్యూస్):** గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐ డి ఓ సి లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను పట్టణంలోని స్థానిక ఎన్.టి.ఆర్ స్టేడియంలో నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారి లతో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ భావం ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జాతీయ పతాకావిష్కరణ పోలీసు గౌరవ వందనం పరేడ్ కార్యక్రమాలను పోలీస్ శాఖ చేపట్టాలన్నారు.పరిసరాల పరిశుభ్రత పారిశు ధ్యం నిర్వహణ మున్సిపల్ కమిషనర్ కు సూచిస్తూ వేదికను పుష్పాలంకరణ చేపట్టాలని ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు. ముఖ్య అతిథులకు ఆహ్వాన పత్రాలు అందించడం ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించే కార్యక్రమాలను రెవెన్యూ శాఖ పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమానికి విచ్చేసే ఆహ్వానితులకు స్వాగతం పలుకుతూ సభ నిర్వహణను చేపట్టాలని ఆర్డిఓ మహబూబాబాద్ కు తెలిపారు.జిల్లా ప్రగతి పై రూపొందించే కాపీ ఏర్పాట్లను సిపిఓ, డిపిఆర్ఓ చూడాలన్నారు.ప్రెస్ గ్యాలరీ ఏర్పాటు చేయాలని తాసిల్దార్ కు సూచించారు. జాతీయ భావం ఉట్టిపడేలా సాంస్కృతి కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై స్టాల్స్ ఏర్పాటు చేయాలని పలు శాఖ అధికారులకు సూచించారు. అగ్నిమాపక యంత్రాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని ఫైర్ శాఖ అధికారిని ఆదేశించారు.అదేవిధంగా 108 వాహనాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని వైద్యశాఖ అధికారికి తెలియజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారికి సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సి.ఈ.ఓ పురుషోత్తం,మహబూబాబాద్ ఆర్.డి.ఓ కృష్ణ వేణి, డి.ఎస్పీ తిరుపతి రావు, సి.పి.ఓ సుబ్బారావు, డి.ఎం.అండ్ హెచ్.ఓ డాక్టర్ మురళీధర్, డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, డి.ఎస్.ఓ ప్రేమ్ కుమార్, మైనింగ్ అధికారి వెంకటరమణ, ఆర్.అండ్.బి ఈ.ఈ భీమ్లు, సివిల్ సప్లై అధికారి కృష్ణ వేణి, డి.ఈ.ఓ డాక్టర్ రవీందర్ రెడ్డి,ఇంచార్జ్ డి.పి.ఆర్.ఓ. వల్లోజు శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్ రవీందర్ యాదవ్, ఫైర్ సేఫ్టీ అధికారి నాగేశ్వరరావు, డి.వై. ఎస్.ఓ జ్యోతి, జి.సి.జి.డి.ఓ విజయకుమారి, మహబూబాబాద్ తహశీల్దార్ భగవాన్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ మదన్ గోపాల్, సి -సెక్షన్ సూపరింటెండెంట్ బాలకిషన్, సీనియర్ అసిస్టెంట్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభల్లో రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకోండి

## - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్





**జమ్మికుంట జనవరి 20 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో నిర్వహించే వార్డు సభలను విజయవంతం చేయాలని సోమవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఇట్టి సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించే వార్డు సభకు ప్రజలు హాజరై ఇందిరమ్మ ఇండ్లు కొత్తగా నమోదు, కొత్త రేషన్ కార్డు లేనివారు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కమిషనర్ ఆయాజ్ తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


## - గురువులకు సత్కారం



**మహాదేవపూర్ జనవరి (20 ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండల్ ప్రభుత్వ పాఠశాల 1998-99 ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వవిద్యార్థులు తమ విద్యా ప్రయాణానికి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, సిల్వర్ జూబిలీ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమం పూర్వవిద్యార్థులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి, అందరిలో ఆనందం, స్మృతులు పునరుద్ధరించుకుంది. సమావేశానికి హాజరైన పూర్వవిద్యార్థులు తమ విద్యా కాలంలోని మధుర స్మృతులను పంచుకుని, ప్రస్తుతం వారు వ్యక్తిగత మరియు వృత్తి జీవితాల్లో సాధించిన విజయాలను హర్షాతిరేకంగా గుర్తు చేసుకున్నారు. పాఠశాల గురువులకు కృతజ్ఞతలు తెలుపుతూ, విద్యా ప్రాముఖ్యతను అందరూ ప్రస్తావించారు. ఈ కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకత కలిగించడానికి సాంస్కృతిక కార్యక్రమాలు శుభసందేశాలు మరియు పునాది రిపోర్ట్ లు ప్రదర్శించబడ్డాయి. 25 సంవత్సరాల తర్వాత కూడా ఐక్యంగా ఉన్నత స్థాయిలో కలుసుకున్నందుకు పూర్వ విద్యార్థులు ఎంతో గర్వంగా భావించారు. ఈ కార్యక్రమంలో పూర్వగురువులు అంకమ్మ సార్, సంజీవరెడ్డి సార్, రాజిరెడ్డి సార్, లక్ష్మణ్ నాయక్ సార్, శ్రీనివాస్ సార్, సారయ్య సర్, ప్రభాకర్ రెడ్డి సార్, కుమారస్వామి సార్ ముఖ్య అతిథులుగా పాల్గొని, తమ అనుభవాలు పంచుకున్నారు. పూర్వవిద్యార్థుల జీవితాలలో పాఠశాల బాటలో నేర్చుకున్న విలువలు ఇప్పటికీ దారిచూపుతున్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో చల్ల. శ్రీనివాస్ రెడ్డి,సంతోష్, నాగభూషణం, శివకుమార్, ఉస్మాన్ ఖాన్, శ్రీనివాస్ జి, శ్రీనివాస్ ఎం, పూర్ణచందర్, కొమురయ్య, జగదీష్ , శ్రీనివాస్ చల్ల, ప్రవీణ్,జ్యోతి,కల్పన, అన్నపూర్ణ, కవిత, శ్వేత, మంజుల, గాయత్రి మరియు 1998-99 %బూజ% స్నేహితులందరూ పాల్గొన్నారు.

# పోస్ట్ ఆఫీసుకు స్వంత కార్యాలయం ఉండేలా చూడండి

## - ఎంపీని కోరిన బీజేపీ నాయకులు



**ధర్మపురి, జనవరి 20, (ది క్రైమ్ న్యూస్):** పోస్ట్ ఆఫీసు కు స్వంత కార్యాలయం ఉండే విదంగా చూడాలనిఎంపీ వంశీకృష్ణ ని ధర్మపురి పట్టణ బీజేపీ నాయకులు కోరారు. ధర్మపురి పుణ్య క్షేత్రముగా, దక్షణ కాశీ గా పేరుపొందిన క్షేత్రం మన ధర్మపురి అని, అలాగే ధర్మపురి అసెంబ్లీ హెడ్ క్వాటర్స్ అయినా ధర్మపురి లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే పోస్ట్ ఆఫీసు కు స్వంత కార్యాలయాల లేనందున ప్రజలు ఎల్లప్పుడూ ఇబ్బందులు పడుతున్నారని కావున పోస్ట్ ఆఫీసుకి పాత పోస్ట్ ఆఫీస్ స్థలం లోనే నిర్మాణం చేపట్టి అందులో కొత్త కార్యాలయం ఏర్పాటు చెయ్యగలరని ధర్మపురి భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో సోమవారం పెద్దపెల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ కి మరియు ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజుభాస్కర్, మండల అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షులు బెజ్జరప లావన్ కుమార్, దివిటి శ్రీధర్, తిర్మందస్ సత్యనారాయణ, సంఘీ మాధవ్, స్తంభంకాడి శ్యామ్, బాకీ అనిల్, బాకీ రాజేష్, ఆనందాస్ నవీన్, కాశెట్టి శివ సాయి, కాశెట్టి హరీష్, సుంకు మధుసూదన్, బొమ్మకంటి సికిందర్, దుర్గం సుధాకర్, సొగల కిషన్ మరియు తదితరులు పాల్గొన్నారు.


# దేవరయాంజాల్ శ్రీ సీతారామస్వామి దేవస్థానం ధర్మకర్తల ప్రమాణ స్వీకారం

## - చైర్మన్‌గా పేండం లక్ష్మీనారాయణ

**శామీర్ పేట, జనవరి 20 (ది క్రైమ్ న్యూస్):** దేవరయాంజాల్ శ్రీ సీతారామస్వామి దేవస్థానం ధర్మకర్తల ప్రమాణ స్వీకానాలు నిర్వహించరు. సోమవారం తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ శ్రీ సీతారామస్వామి దేవస్థానం ధర్మకర్తల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడము జరుగుతుంది. అందరు ఆ శ్రీ సీతరామ స్వామిని దర్శనం చేసుకుని తీర్ద ప్రసాధలు స్వకారిచర్. దర్శనం అనంతరం ప్రమాణ స్వీకారనా చేసారు. మొదటగా దేవరయాంజాల్ శ్రీ సీతా రామ స్వామి దేవస్థానం చైర్మన్ గా పేండం లక్ష్మీనారాయణ, ధర్మకర్తలు: ఎల్లెంకి భారతి, వలందాస్ మురళి గౌడ్, భీమిడి నీలం సంజీవరెడ్డి (కొండల్ రెడ్డి), నానిగల్ల హరిగోపాల్, గుడిసేనిహరికృష్ణ, తూంకుంట జగదీష్ గౌడ్, ఎక్స్ అఫిషియో మెంబర్ కందాల రామాచార్యులు వచ్చే దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్ పెక్టర్ మోహన్ ప్రమాణ స్వీకార చేయించారు. ధర్మకర్తల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, ముఖ్య అతిథులుగా విచ్చేసి శ్రీ సీతా రామ స్వామి వారిని దర్శించుకొని, తీర్ధ ప్రసాదాలు స్వీకరించి, నూతనంగా ప్రమాణ స్వీకార చేసిన చైర్మన్, ధర్మకర్తలని అభినందించి, దేవాలయం అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచించి, దేవాలయం అభివృద్ధి కోసం మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, నియోజకవర్గ ఏ,బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిడిపల్లి వేణుగోపాల్ రెడ్డి, వేముల మహేష్ గౌడ్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, శామీర్ పేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాష్కీ శంకర్ గౌడ్, మేడ్చల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోమారం రమణ రెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ మహమ్మద్ ముజీ బుద్దిన్, కౌన్సిలర్లు సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, పచ్చిమడ్ల నర్సింగ్ రావు, మున్సిపల్ కమిషనర్ ఆర్ వెంకట్ గోపాల్, రాష్ట్ర సర్పంచ్లు ఫోరం మాజీ అధికార ప్రతినిధి గరిసెల సురేందర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్లు పీసరి శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి లావణ్య శంకర్ గౌడ్, దోసకాయల వేంకటేశ్, టీపీసీసీ కార్యదర్శి పీసరి మైపాల్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఓబిసి సెల్ అధ్యక్షుడు గువ్వ రవి ముదిరాజ్, జిల్లా సీనియర్ నాయకులు రోండా మల్లారెడ్డి, జిల్లా యన్ యస్ యు ఐ అధ్యక్షుడు రాహుల్ యాదవ్, నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పానుగంటి మహేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తటాకం అభిలాష్, మేడ్చల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర రాహుల్ యాదవ్, రామాలయం మాజీ చైర్మన్లు పన్నాల వీరా రెడ్డి, పన్నాల సుధాకర్ రెడ్డి, మాజీ ధర్మకర్త పట్నం నర్సింహారెడ్డి, మాజీ ఉప సర్పంచ్లు దేవరశెట్టి రాజు, గడ్డం రమేశ్, మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు పట్నం నర్సింహారెడ్డి, నాయకులు ధర్మా రెడ్డి, నారాయణ, బస్వా రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రాము, వేణుగోపాల్ రెడ్డి, రాంమోహన్, దర్శన్ గౌడ్, మురళి గౌడ్, జాఫర్, నాగమణి, రవీందర్ గౌడ్, దుర్గయ్య, భిక్షపతి,ప్రదీప్ కుమార్, మధుసూదన్ రెడ్డి, బాలకృష్ణ, భూపాల్ రెడ్డి, సాయి కుమార్, నాగేశ్ గౌడ్, బాబు, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,శశిధర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శేశాంత్, గౌతమ్ గౌడ్, మహేందర్, కేశవులు, మణిదీప్ రెడ్డి, రాజు, శ్రీకాంత్ రెడ్డి, నరేష్, రంజిత్, సాయి మనీష్, శివ ప్రసాద్, వేంకటేశ్, శ్రీకాంత్, బాను చందర్, హర్ష రెడ్డి, నవీన్, రోహిత్ రెడ్డి, భరత్ రెడ్డి, మణి తేజ, భరత్ గౌడ్, నరేశ్, భరత్, సాత్విక్ రెడ్డి, అభిలాష్ రెడ్డి, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని చైర్మన్, ధర్మకర్తలని శాలువాలతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు.







# పనులను త్వరగా ప్రారంభించాలి

## - అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 20:** అడ్రియాల ప్రాజెక్ట్ గనిలో కాంట్రాక్టు పనులను త్వరగా ప్రారంభించాలని వెన్సర్ కంపెనీ ప్రతినిధులకు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు సూచించారు. సోమవారం జీఎం కార్యాలయం నందు వెన్సర్ కంపెనీ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ గనిలోని వివిధ పనులకు వెన్సర్ కంపెనీకి ఇచ్చిన కాంట్రాక్టు ప్రకారం ఏప్రిల్ లోపు పనులను చేపట్టాలని, అందుకు తగిన ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, వెన్సర్ కంపెనీ ప్రతినిధులు కరుణాకర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు పై దాడి చేయడం అమానుషం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 20:** ఉపాధ్యాయుడిపై దాడి చేయడం సమావేశం అని పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు గసిగంటి రమేష్ అసోసియేట్ అధ్యక్షుడు రాజమౌళి గౌడ్ పేర్కొన్నారు. ఉపాధ్యాయునిపై దాడికి నిరసనగా సోమవారం కమాన్ పూర్ పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై గత నెల 23న కొందరు వ్యక్తులు బడిలోకి చొరబడి విచక్షణారహితంగా మూక దాడికి పాల్పడిన ఘటనను ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా ఖండించాయి దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి ఆ దాడిని నిరసిస్తూ సోమవారం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పిఆర్టియు టిఎస్ కమాన్ పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఐ విజయకుమార్ మండల అధ్యక్షులు గసిగంటి రమేష్ , జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మేరుగు రాజమౌళి, రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు మరియు సీనియర్ సభ్యులు రజనీ వందన , లక్ష్మీనారాయణ,సతీష్, రాజేశ్వరరావు, నఫీజులా ఖాన్, ఈశ్వరయ్య, నంబయ్య, రజిత కుమారి, సరళ, రేణుక తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మధారపు మమత చూపు సజీవం

## - నేత్రదానంతో ఇద్దరి అంధుల జీవితాల్లో వెలుగు
## - లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలని, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాలు సేకరణ




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 20:** రామగిరి మండలం సెంటినరీకాలనీ లో నివాసం ఉంటున్న (2-977) మాదారపు కేశవరావు కమల పెద్ద కూతురు మమత (35)సోమవారం ఉదయం మృతి చెందడం జరిగింది. అనంతరం లైన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్స్ మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి లు నేత్రదానంపై కుటుంబానికి అవగాహన కల్పించగా కుటుంబ సభ్యులు నేత్రదానానికి ఒప్పుకోవడం జరిగింది. వెంటనే సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి లకు సమాచారం అందించగా వెంటనే కరీంనగర్ నుండి టెక్నీషియన్ గాజుల సతీష్ పంపించగా వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సభ్యుల సహకారం తో నేత్రాలను సేకరించి హైదరాబాదులోని ఎల్.వి.ప్రసాద్ ఐ బ్యాంక్ కి పంపించడం జరిగింది. ఇద్దరి అందులకు చూపులు ప్రసాదించిన మమత తల్లిదండ్రులు కేశవరావు కమల కుటుంబ సభ్యులకు వారి బంధుమిత్రులకు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలని, సదాశయ ఫౌండేషన్ తరపున మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మృతురాలికి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మేకల మారుతి, యాదవ్ , అల్లెంకి రామారావు,డైరెక్టర్ మధుకర్ రెడ్డి యాదవ్, సదశయ ఫౌండేషన్ ఆర్గనైజేషన్ కొండ సమ్మయ్య, శ్రీకాంత్ రావు, గౌడ సత్యం,కొదటి రాము,రాజా శేఖర్ రెడ్డి,ప్రకాష్ రావు,భీం రావ్,సురేందర్ రావు,అంజలి రెడ్డి, పాపేశ్వర్ రావు,కపరబోయిన భాస్కర్, ఆనందం, పాషా,శ్రీనివాస్ రెడ్డి,సత్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# రైతుల 'చేతి' కందని రుణమాఫీ


## - లిస్టులో పేర్లున్నాయి - టెక్నికల్ ప్రాబ్లంతో నిధులు వాపస్
## - లోన్ అకౌంట్లు క్లోజ్ కావడంతో సమస్య
## - సమస్యకు పరిష్కారం చూపాలని రైతుల వేడుకోలు
## - సెంటినరి కాలనీ కేడిసీసీ బ్యాంక్ ముందు రైతుల ఆందోళన

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 20:** రుణమాఫీ నిధులు ఖాతాల్లో జామ కాలేదని సెంటినరి కాలనీ కేడిసీసీ బ్యాంక్ ముందు రైతుల ఆందోళన చేశారు.రామగిరి మండలంలోని సెంటినరి కాలనీ శాఖ కేడీసీసీ బ్యాంకు లో క్రాప్ లోన్ తీసుకున్న 54 మంది రైతులకు ప్రభుత్వం అందించిన రుణమాఫీ నిధులు తమ ఖాతాల్లో జామ కాలేదని, క్రాప్ లోన్ తీసుకున్న రైతుల ఖాతా వివరాలను ప్రభుత్వ యంత్రాంగానికి అందించినప్పటికీ, ఖాతా రెన్యూవల్ పేరుతో వడ్డీ కట్టించుకుని, అప్పటివరకు ఉన్న లోన్ ఖాతాను రైతులకు ఎవరికి కనీస సమాచారం ఇవ్వకుండానే రద్దు పరిచి నూతన ఖాతాను సృష్టించారని, రైతులకు ఎలాంటి సమాచారం లేకుండా ఖాతాలను ముయడం, కొత్త ఖాతాలను తెరవడం ఎలా చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి అందించిన ఖాతాలను రద్దు చేయడం వల్లే ప్రభుత్వం అందించిన రుణమాఫీ నిధులు ఖాతాలో జమ కాలేదని, దీనికి సంబంధిత బ్యాంక్ పూర్తి బాధ్యత వహించి రుణమాఫీ నిధులను ఖాతాలో వెంటనే జమ చేయాలని రైతుల సందర్భంగా డిమాండ్ చేశారు.ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ కొందరు రైతులకు అందక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ వర్తిస్తుందని ప్రకటించాడు. దీనిలో భాగంగా ఇప్పటికి నాలుగో విడతల రుణమాఫీ లిస్ట్ వచ్చింది. పలువురు రైతులకు రుణమాఫీ జరిగింది. తిరిగి రుణాలు కూడా. తీసుకున్నారు. కాగా బ్యాంకులలో మొదటి, ఇతర రిస్టులలో పేర్లు వచ్చారు. రైతులకు ఇప్పటికి రుణమాఫీ అందలేదు. రైతులకు రుణమాఫీ పేపర్ల మీద పేరు వచ్చి నప్పటికీ, అకౌంట్ లో జమ కాలేదు. లిస్టులో రుణమాఫీ వచ్చిన రైతులకు సంబంధించి అకౌంట్లు క్లోజ్ అవ్వడంతో, రుణమాఫీ డబ్బు లు వెనుకకు వెళ్లినట్లు తెలిసింది. సదర్ బ్యాంక్ లలో అధికారులు అకౌంట్ ను క్లోజ్ చేశాడా? అవే క్లోజ్ అయ్యాయా! రైతులు క్లోజ్ చేసుకున్నారా! అనే విషయంలో ఎలాంటి క్లారిటీ లేదు. కొంద రు రైతులు ఆరు నెలలుగా చెప్పులు అరి గేలా సదరు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. రేపు, మాపు అంటూ అధికారులు దాట వేస్తున్నారు. వ్యవసాయ అధికారులను అడిగితే మా దగ్గర ఎలాంటి పొరపాటు జరగలేదని సమాదానం చెబుతున్నారని అన్నారు.తిరిగి ప్రభుత్వానికి వెళ్ళిన రుణమాఫీ ఎప్పుడు వస్తుందో తెలియదని అధికారులు పేర్కొంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## నానబెట్టిన ఎండుద్రాక్ష నీరే కదా అని పారేస్తున్నారా?

# మీరు పొరపాటు చేస్తున్నట్లే..



నానబెట్టిన బాదం, వాల్ నట్స్ ను ఉదయాన్నే తినే అలవాటు చాలా మందికి ఉంటుంది. ఇందులో ఎండు ద్రాక్ష కూడా ఉంటుంది. నానబెట్టిన ఎండుద్రాక్ష ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. కానీ చాలా సందర్భాలలో నానబెట్టిన ఎండుద్రాక్షను తింటారు. కానీ నీటిని పారేస్తుంటారు. కానీ అసలు పొరపాటు ఇక్కడే చేస్తుంటారు. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం, నానబెట్టిన ఎండు ద్రాక్ష ఎంత పోషకమైనదో.. నీరు కూడా అంతే. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు డిటాక్స్ వాటర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ ను బయటకు పంపుతుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ నీరు జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. ఎండుద్రాక్షను నీటిలో నానబెట్టి తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను చూడండి. నానబెట్టిన ఎండుద్రాక్షను ఎప్పుడూ పారేయకండి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది ఫ్రీ రాడికల్స్ నుండి శరీరాన్ని రక్షిస్తుంది. ఈ నీటిలో ఉండే విటమిన్లు, మినరల్స్ రోగనిరోధక శక్తిని కూడా మెరుగుపరుస్తాయి. ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని డిటాక్స్ వాటర్‌గా తాగడం వల్ల శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. శారీరక మంట తగ్గుతుంది. కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే బరువును తగ్గిస్తుంది. మీరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నట్లయితే, మీరు తప్పనిసరిగా నీటిలో నానబెట్టిన ఎండుద్రాక్షను తీసుకోవాలి. ఈ నీటిలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అంతేకాకుండా, ఈ పానీయంలో ఐరన్ ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, నీటిలో నానబెట్టిన ఎండుద్రాక్షను తాగండి. ఈ పానీయంలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థ, ప్రేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు శరీరంలో పేరుకుపోయిన అన్ని కాలుష్య కారకాలను బయటకు పంపడానికి సహాయపడుతుంది. 10-15 ఎండుద్రాక్షలను ఒక కప్పు నీటిలో రాత్రంతా నానబెట్టండి. మరుసటి రోజు ఉదయం నానబెట్టిన ఎండుద్రాక్షను తినండి. దానితో ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని తాగండి.



## ఈ ఫుడ్ కాంబినేషన్ల జోలికి అస్సలు పోకండి.. లేదంటే డేంజరే!



కొన్ని కొన్ని ఫుడ్ కాంబినేషన్లు ఎంతో రుచిగా ఉంటాయి. అలాగే ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. హెల్త్‌కి చాలా మేలు చేస్తాయి. కానీ కొన్ని రకాల ఫుడ్ కాంబినేషన్లకు మాత్రం చాలా దూరంగా ఉండాలని ఆయుర్వేదం చెబుతోంది. ఈ ఫుడ్ కాంబినేషన్ల వల్ల మీ ఆరోగ్యంపై సైడ్ ఎఫెక్ట్స్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, పలు రకాల సమస్యలు రావొచ్చని ఆయుర్వేదం చెబుతుంది. అయితే కొంత మంది తెలియక ఈ ఫుడ్ కాంబినేషన్స్ కలిపి తింటారు. ఆ తర్వాత అనేక సమస్యల్ని ఎదుర్కొనాల్సి వస్తుంది. వీటి వల్ల శరీరంలో జీర్ణ వ్యవస్థలో వ్యర్థాలు, ట్యాక్సిన్స్ పేరుకుపోతాయి. ఈ బ్యాడ్ ఫుడ్ కాంబినేషన్స్ వల్ల మీకు పోషకాహారాలు సరిగా అందవు. పైగా సమస్యలు కూడా తలెత్తుతాయి. కాబట్టి ఇలాంటి ఫుడ్ కాంబినేషన్లకు దూరంగా ఉండటం మంచిది. మరి ఆ బ్యాడ్ ఫుడ్ కాంబినేషన్లు ఏంటో ఇప్పుడు చూద్దాం. పండ్లు పాలు: ఆయుర్వేదం ప్రకారం పండ్లు, పాలు కలిపి అస్సలు తీసుకోకూడదు. వీటి వల్ల జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. అంతే కాకుండా ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు రావచ్చు. కేవలం మామిడి పండ్లను మాత్రమే పాలతో కలిపి తీసుకోవచ్చు. అది కూడా తీపి మామిడి పండ్లను మాత్రమే ఎంచుకోవాలి. ఇతర పండ్లతో పాలను కలిపి తీసుకోకూడదు. పాలకూర పనీర్: చాలా మందికి పాలక్ పనీర్ అనేది మంచి ఫుడ్ కాంబినేషన్. చపాతీ, రోటీ, అన్నం, పులావ్ వేటిల్లో అయినా ఇది చాలా రుచిగా ఉంటుంది. ఎంతో ఇష్ట పడి మరీ తింటారు. కానీ వీటిని తినడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తవచ్చు. ఇవి రెండు కూడా పోషకాహారాలైన పదార్థాలు. కానీ తినకూడదు. పనీర్ లో ఉండే క్యాల్షియంను.. పాలకూరలో ఉండే ఇనుము.. శరీర శోషించుకోకుండా అడ్డు పడుతుంది. హనీ హాట్ వాటర్: చాలా మంది వెయిట్ లాస్ అయ్యేందుకు వేడి నీళ్లలో తేనె కలుపుకుని తాగుతారు. కానీ ఆయుర్వేదం ప్రకారం మాత్రం ఇలా అస్సలు తీసుకోకూడదు. ఇలా తాగడం వల్ల హెల్ప్ చేసే.. ఎంజైమ్‌లు, యాంటీ ఆక్సిడెంట్లు నాశనం అవుతాయి. హానికర సమ్మేళనాలు ఏర్పడతాయి. వీటి వల్ల సమస్యలు తలెత్తవచ్చు. ఐస్ క్రీమ్ గులాబ్ జామూన్: పెళ్లిళ్లు, ఫంక్షన్‌లలో ఐస్ క్రీమ్ విత్ గులాబ్ జామూన్ తింటూ ఉంటారు. ఇది సూపర్ కాంబినేషన్. కానీ ఇలా తినడం అస్సలు మంచిది కాదని ఆయుర్వేదం చెబుతుంది. వీటిని తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. అదే విధంగా పాలు-చేపలు, ఖర్జూరం-పాలు కాంబినేషన్లు కూడా తీసుకోకూడదు.

## రాత్రుళ్లు చపాతీలు తినవచ్చా.? ఆరోగ్య ప్రయోజనాలెన్నో తెలిస్తే.!



ఉరుకుల పరుగుల జీవితంలో భాగంగా ప్రజల లైఫ్ స్టైల్ రోజురోజుకూ మారుతూ వస్తోంది. ఇలా మారడం మూలంగా పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం చాలా మందిని పట్టి పీడిస్తున్న సమస్య అధిక బరువు. రెగ్యులర్ డైట్‌లో క్యాలరీలు ఎక్కువ కావడం, శారీరిక శ్రమ లేకపోవడం.. అలాగే టైంకి సరిగ్గా తినకపోవడం.. ఇవి జరుగుతున్నాయ్. ఇక ఇలా ఉంటే మీ ఆరోగ్యానికే ప్రమాదమని అంటున్నారు వైద్య నిపుణులు. ఇదిలా ఉండగా.. చాలామంది రాత్రుళ్లు అన్నం బదులుగా జొన్న రొట్టెలు, రోటీ లేదా చపాతీలు లాంటివి తింటుంటారు. రాత్రిపూట ఎక్కువగా వైట్ రైస్ బదులే.. ఈ చపాతీలు తినడానికే ప్రాధాన్యత ఇస్తారు. ఎందుకంటే.! చపాతీలను తయారు చేసే గోధుమపిండిలో విటమిన్ బీ, ఇ, కాల్షియం, ఐరన్, జింక్, సోడియం, పోటాషియం, మెగ్నిషియం వంటివి పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావాల్సినంత శక్తిని ఇస్తాయి. పైగా వైట్ రైస్ కంటే త్వరగా చపాతీలు జీర్ణం అవుతాయి. ఇక చపాతీలను కాల్చేటప్పుడు తక్కువ నూనె వేసి కాల్చితే.. అన్నంతో పోలిస్తే క్యాలరీలు కూడా తక్కువ ఉంటాయి. రెండు లేదా మూడు చపాతీలు తింటేనే మనకు కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. దీని వల్ల మన బరువు కూడా కంట్రోల్‌లో ఉంటుంది. అయితే రాత్రిపూట అప్పుడే చేసుకుని చపాతీలు తినడం కంటే.. నిల్వ ఉన్న చపాతీలు తినడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. మిగిలిపోయిన చపాతీలు తినడం వల్ల బ్లడ్ ప్రెషర్ లెవెల్స్ సమతుల్యంగా ఉండటమే కాకుండా కడుపునొప్పి సమస్య కూడా ఉండదని అంటున్నారు. గ్యాస్, కాన్స్టిపేషన్, ఎసిడిటీ వంటి సమస్యలు దూరం అవుతాయట. డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుందట. పాలల్లో నానబెట్టుకుని తీసుకునే చపాతీలతో కూడా ఇన్నే ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయన్నారు. కాగా, మీరు ఏదైనా డైట్ ఫాలో అయ్యే ముందు కచ్చితంగా మీ డాక్టర్‌ను సంప్రదించండి.. పై వార్త కేవలం పలు అధ్యయనాలు ఆధారంగా ప్రచురితం చేసింది మాత్రమే.

## వీటిని మీ డైట్‌లో చేర్చుకుంటే.. ఖచ్చితంగా బరువు తగ్గుతారు..

భారతీయ వంటకాల్లో ఉపయోగించే మసాలాలు చాలా ఫేమస్. వీటిని కేవలం వంటలకు మాత్రమే కాకుండా..ఇతరఆరోగ్యప్రయోజనాలుకూడాఉన్నాయి. పూర్వం మందులు సరిగ్గా లేనప్పుడు..వీటినే చికిత్సకు ఉపయోగించేవారు. ఈమసాలాల్లో లవంగాలు కూడా ఒకటి. లవంగాలను పలు రకాల ఆహార పదార్థాల్లో ఉపయోగిస్తూ ఉంటారు. లవంగాల్లో ఎన్నో ఆరోగ్య కరమైన పోషకాలు ఉన్నాయి. వీటితో అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. లవంగాల్లో పలు రకాల యాంటీ ఆక్సిడెంట్లు కూడా లభ్యమవుతాయి. లవంగాలు తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. దీని వల్ల పలు రకాల సీజనల్ వ్యాధులతో పోరాడే శక్తి లభిస్తుంది. లవంగాలతో నోటి ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరచుకోవచ్చు. దంతాలు, చిగుళ్ల సమస్యలు, నోటి దుర్వాసన తగ్గించుకోవచ్చు.లవంగాల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతో... శరీరంలోని ఫ్రీ రాడికల్స్ సమస్యను తగ్గించుకోవచ్చు. వీటితో క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటీస్ వంటి వాటిని కంట్రోల్ చేయవచ్చు.లవంగాలతో ముఖ్యంగా బరువు కూడా తగ్గొచ్చు. వెయిట్ లాస్ అయ్యేందుకు చాలా రకాలుగా లవంగాలను యూజ్ చేయవచ్చు. రాత్రి పడుకునే ముందు గ్లాస్ నీటిలో రెండే లేదా మూడు లవంగాలను వేసి.. ఉదయం తాగాలి. అదే విధంగా లవంగాలను పొడిలా చేసుకుని.. గోరు వెచ్చని నీటిలో కలిపి అయినా తీసుకోవచ్చు. లవంగాలతోటీకూడా తయారు చేసుకుని తాగవచ్చు. ఇలా ఎలా తీసుకున్నా వెయిట్ లాస్ అవుతారు.





# చందన

## రక్తంలో కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచే యోగాసనాలు..

## క్రమంతప్పకుండా చేస్తే గుండె జబ్బులు పరార్

నేటికాలంలో చాలామంది మధుమేహం, కొలెస్ట్రాల్ సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి గతితప్పిన జీవనశైలి, తప్పుడు ఆహారం ప్రధాన కారణం. కొలెస్ట్రాల్‌ను మొదటి నుండి నియంత్రించకపోతే, గుండెపోటు వచ్చే ప్రమాదం మరింత పెరుగుతుంది. రక్తంలో కొలెస్ట్రాల్ ప్రధానంగా రెండు రకాలు. మంచి కొలెస్ట్రాల్, చెడు కొలెస్ట్రాల్. మంచి కొలెస్ట్రాల్ స్థాయి తగ్గడం, చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరగడం వల్ల సిరలు - ధమనులలో రక్త ప్రసరణను దెబ్బతీస్తుంది. పలితంగా రక్త నాళాలలో రక్తం గడ్డకట్టడానికి కారణమవుతుంది. ఫలితంగా గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి మరీ పెరిగితే వైద్యుల సలహాతో మందులు వాడాల్సి ఉంటుంది. కానీ తినడం ద్వారా మాత్రమే కాకుండా కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో యోగా కూడా కీలక పాత్ర పోషిస్తుంది. యోగా వంటి వ్యాయామాలు అజీర్ణం, మధుమేహం, ఎముకల సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. ధనురాసనం, భుజంగాసనం, పశ్చిమోత్తాసనం వంటి కొన్ని యోగాసనాలు రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తాయి. భుజంగాసనం.. వెనుకభాగంలో పడుకుని, అరచేతులతో కడుపు నుంచి పైభాగాన్ని ఎత్తాలి. శరీరం భుజంగ ఆకారంలో ఉన్నందున దీనిని భుజంగాసనం అంటారు. ఈ ఆసనాన్ని క్రమం తప్పకుండా చేయడం వల్ల కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీర్ణవ్యవస్థను కూడా చక్కగా ఉంచుకోవచ్చు. ఈ విధంగా రక్తంలో కొలెస్ట్రాల్‌ను నియంత్రించవచ్చు. పశ్చిమోత్తాసనం.. కాళ్లను ముందుకి చాచి కూర్చోవాలి. పై నుండి చేతులను నిటారుగా ఉంచి, నెమ్మదిగా ముందుకు తీసుకొచ్చి కాలి బొటనవేళ్లను పట్టుకోవాలి. తర్వాత మోకాళ్లపై తలను ఉంచి, శరీరం పై భాగాన్ని ముందుకు వంచాలి. మోకాలు వంగకూడదు. ఇది పశ్చిమోత్తాసనం. క్రమం తప్పకుండా చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచవచ్చు. తద్వారా మెరుగైన గుండె ఆరోగ్యానికి దారితీస్తుంది. అయితే అధిక రక్తపోటు ఉన్న రోగులు దీన్ని చేయడానికి ముందు వైద్యుడిని సంప్రదించాలి. ధనురాసనం.. వెనుకవైపు పడుకుని నడుము నుంచి శరీర ముందు భాగాన్ని పైకెత్తి, కాళ్ళను వెనుకకు మడిచి వాటిని పైకి లేపి, రెండు చేతులను వెనుకకు తీసుకుని, కాలి వేళ్లను పట్టుకోవాలి. ఇది సరిగ్గా చేస్తే.. భంగిమ విల్లులా ఉంటుంది. అందుకే దీనికి ధనురాసనం అని పేరు. క్రమం తప్పకుండా చేయడం వల్ల ఛాతీ విస్తరిస్తుంది. కండరాల ఒత్తిడి తగ్గుతుంది. ఊపిరితిత్తులకు ప్రయోజనం చేకూరుతుంది. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

## డయాబెటిక్ పేషెంట్లకు ఈ బియ్యం వరం. శాస్త్రవేత్తల సలహా ఏంటంటే..




సంప్రదాయ విత్తనాలకు భిన్నంగా అధిక దిగుబడుల్చిన వంగడం సాంబ మసూరి.. దక్షిణ భారతదేశంలోని ఎక్కువ ప్రాంతాల్లో రైతులు ఈ రకం వరినే సాగు చేస్తారు. దీని అన్నం తినడానికి రుచిగా ఉంటుంది. అదే సమయంలో పంట తక్కువ రోజుల్లో పండడం వల్ల రైతుకు పెద్దగా ఖర్చు ఉండదు. నేడు ఈ ఈ రకం వరి వంగడాన్ని ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, తెలంగాణ వంటి వివిధ రాష్ట్రాల్లో 1.5 లక్షల హెక్టార్లకు పైగా సాగు చేస్తున్నారు. నిర్వహించిన జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. హితేంద్ర పటేల్ సాంబా మన్సూరి బియ్యం గురించి వివరించారు. సాంబా మసూరి బియ్యం బాక్టీరియా ముడత వ్యాధికి నిరోధకతను కలిగి ఉంటుంది. చాలా తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. ఇది డయాబెటిక్ రోగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ అనేది కార్బోహైడ్రేట్-రిచ్ ఫుడ్ లేదా డ్రింక్‌ని తినడం లేదా తాగిన తర్వాత రక్తంలో ఎంత గ్లూకోజ్ పెరుగుతుందనే దాని ఆధారంగా ర్యాంక్ చేసే స్కేల్ అని గమనించాలి. తక్కువ ఉన్న బియ్యం మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచిదని చెబుతున్నారు.. తక్కువ ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల రక్తప్రవాహంలోకి గ్లూకోజ్ నెమ్మదిగా విడుదలై మధుమేహం దుష్ప్రభావాలను తగ్గిస్తుంది. ఇది మంచి దిగుబడి మరియు చక్కటి ధాన్యం రకాన్ని కూడా చూపింది, దాని మార్కెట్ సామర్థ్యాన్ని మరియు రైతులకు లాభాన్ని పెంచుతుంది. ఇది బాక్టీరియా ముడతకు కూడా నిరోధకతను కలిగి ఉంటుంది.

### పోషకాల దానిమ్మ.. లాభాలతోపాటు నష్టాలు కూడా ఉన్నాయండోయ్.. ఈ సమస్యలున్న వారు తినకూడదంట..



పండ్లు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రెగ్యులర్‌గా పండ్లు తినేవారికి జబ్బులు అంత తేలికగా దరిచేరవు. అందుకే.. వైద్యులు పండ్లను తినాలని సూచిస్తుంటారు. ఎందుకంటే.. పండ్లలో పోషకాలతోపాటు.. వ్యాధులను నివారించే లక్షణాలను కలిగి ఉంటాయి.. అలాంటి పండ్లలో దానిమ్మ ఒకటి.. దానిమ్మ పండు.. చాలా రుచిగా.. తీపిగా ఉంటుంది. ఇది అనేక వ్యాధుల నివారణకు కూడా ఉపయోగపడుతుంది. రక్తహీనత, పలు సమస్యల నివారణకు దానిమ్మపండు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. దానిమ్మ పండులో విటమిన్ సి, బి ఉంటాయి. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, ఫాస్పరస్, సెలీనియం, జింక్ పుష్కలంగా ఉన్నాయి. అయితే.. దానిమ్మ పండు తినడం వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. దానిమ్మ తినడం వల్ల కలిగే లాభాలు, నష్టాలు ఏంటో తెలుసుకోండి.. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇతర పండ్ల రసాల కంటే దానిమ్మ రసంలో ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. క్యాన్సర్ రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దానిమ్మ రసం క్యాన్సర్‌తో బాధపడేవారికి మేలు చేస్తుంది. ప్రోస్టేట్ క్యాన్సర్ కణాలను నిరోధించడానికి దానిమ్మ రసం తీసుకోవాలి. ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. అల్జీమర్స్ వ్యాధి రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దీని విత్తనాలు అల్జీమర్స్ వ్యాధి అభివృద్ధిని నిరోధిస్తాయి. ఇంకా జ్ఞాపకశక్తిని బలపరుస్తాయి. దానిమ్మ రసం పేగు మంటను తగ్గించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. విరేచనాల సమస్య ఉంటే, దానిమ్మ రసం తీసుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. కీళ్ల నొప్పులు, నొప్పి.. ఇతర రకాల ఆర్థరైటిస్‌లకు దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ రసం గుండె జబ్బులకు కూడా మేలు చేస్తుంది. రక్తపోటు రోగులకు కూడా దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. మధుమేహం ఉన్న వారు సైతం దానిమ్మ రసాన్ని తాగొచ్చు.. దానిమ్మ ఇన్సులిన్, రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. దానిమ్మ తినడం వల్ల కలిగే నష్టాలు తక్కువ రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్న వారు దానిమ్మ రసాన్ని తక్కువ మోతాదులో తీసుకోవాలి. విరేచనాలు అయ్యే సమయంలో కూడా దానిమ్మ రసం తాగకూడదు. చర్మానికి దానిమ్మ రసాన్ని రాసుకుంటే చాలా మందికి దురద, వాపు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. దానిమ్మ ఎక్కువగా తీసుకుంటే.. మీ జీర్ణశయాంతర ప్రేగులను చికాకుపెడుతుంది.. ఇది జీర్ణవ్యవస్థను అడ్డుకుంటుంది. దానిమ్మను ఎక్కువగా తీసుకోవడం వల్ల కొన్ని సందర్భాల్లో వికారం, వాంతులు, కడుపు నొప్పి, మలబద్ధకం లేదా విరేచనాలు సంభవించవచ్చు.



# శివుడి పాత్రలో అక్షయ్‌కుమార్

## ఆకట్టుకుంటున్న కన్నప్ప లుక్

ఫ్యామిలీ గొడవలతో సతమవుతున్న మంచు ఫ్యామిలీ.. మరోవైపు తమ కలల ప్రాజెక్ట్ కన్నప్పను పూర్తి చేసే పనిలో పడింది. మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు పలువురు అగ్ర కథానాయకుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా ఈ సినిమా నుంచి బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఈ సినిమాలో అక్షయ్ కుమార్ పరమేశ్వరుడి పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించింది. ముల్లోకాలు ఏలే పరమేశ్వరుడు భక్తికి మాత్రం దాసుడు అంటూ అక్షయ్ శివుడి రూపంలో ఉన్న అక్షయ్ ఫస్ట్ లుక్‌ని పంచుకుంది.



# మీనాక్షికి ఫస్ట్ క్రష్ అతడే

సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో హిట్టు అందుకొని వరుస హిట్లతో ఇండస్ట్రీలో దూసుకుపోతున్న స్టార్ హీరోయిన్ మీనాక్షి చౌదరి. అయితే తను ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచినప్పటి నుండి ఎవరో ఒక హీరోతో డేటింగ్ లో ఉందని, ఇంకో హీరోతో పెళ్లి అని ఎదో ఒక పుకార్లు వినిపిస్తూనే ఉన్నాయి. ఇంతకీ మీనాక్షి లైఫ్ లో లవ్ ఉందా? ఆమెకు ఎవరంటే ఇష్టం? వీటిపై ఆమె ఏమన్నారు అంటే.. తనపై వస్తున్న రూమర్స్ ని ఖండిస్తూనే మీనాక్షి తన లవ్ లైఫ్ గురించి చెప్పేసింది. తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. " ప్రస్తుతం అయితే నా ఫోకస్ అంత సినిమాలపైనే ఉంది. స్కూల్ లేదా కాలేజీలో స్టూడెంట్స్ కు కచ్చితంగా టీచర్లపై క్రష్ ఉంటుంది. నాక్కూడా అలాంటిదే ఉంది. నేను 9వ తరగతి చదువుతున్నప్పుడు నా క్లాస్ లో ఓ టీచర్ అంటే చాలా ఇష్టం. టోటల్ క్లాస్ మొత్తం అతడ్ని ఇష్టపడేది. నాకైతే ఇంకా ఎక్కువ ఇష్టం. అదే నా ఫస్ట్ క్రష్ అండ్ లవ్." అంటూ తన ఫస్ట్ క్రష్ ని రివీల్ చేసింది. మాటలు కొనసాగిస్తూ.. " నాకు ఆ తర్వాత మళ్లీ ప్రేమలో పడేంత టైమ్ దొరకలేదు. మరీ ముఖ్యంగా మెడిసిన్ చదువు వల్ల ప్రేమకు పూర్తిగా దూరమయ్యాను. కాలేజీ లైఫ్ లో ఎలాంటి లవ్ లేదు. చదువుతోనే సరిపోయింది. పైగా మెడికల్ కాలేజీ కదా ఒత్తిడి చాలా ఎక్కువగా ఉండేది. ఎప్పుడూ చదువే. ఇండస్ట్రీకి వచ్చిన తర్వాత కూడా నేను ఎవరి ప్రేమలో పడలేదు. కెరీర్ పై మాత్రమే ఫోకస్ పెడుతూ వస్తున్నాను. ఇప్పుడిప్పుడే సెటిల్ అవుతున్నకాబట్టి ప్రేమ, పెళ్ళికి టైమ్ ఉంది. ప్రస్తుతానికి సినిమాలే నా లోకం" అంటూ ఫుల్ క్లారిటీ ఇచ్చేసింది.



# నా భార్యకు నా పాస్‌వర్డ్‌లు అన్నీ తెలుసు : వెంకటేష్


టాలీవుడ్‌లో సక్సెస్ రేట్ ఎక్కువగా ఉన్న సీనియర్ హీరోల్లో టాప్‌లో ఉంటాడు వెంకటేశ్. తనదైన మ్యానరిజంతో వినోదాన్ని పంచే వెంకీ ఇటీవలే సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ మూవీలో ఐశ్వర్యా రాజేశ్, మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించాడు. భార్య, మాజీ ప్రియురాలి మధ్య చిక్కుకున్న భర్త పాత్రలో నటించాడు వెంకటేశ్. ఇందులో వెంకీ చెప్పే డైలాగ్స్ చాలా మంది ఫ్యామిలీ ఆడియెన్స్‌కు బాగా కనెక్ట్ అవుతున్నాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెంకటేశ్‌ను ఆసక్తికర ప్రశ్న అడిగింది యాంకర్ సుమ. మీ భార్యకు మీ మొబైల్ పాస్‌వర్డ్‌లు, ఇతర పాస్‌వర్డ్‌లు తెలుసా..? అని వెంకీని అడిగింది సుమ. దీనికి వెంకీ ఏ మాత్రం తడబడకుండా నా భార్యకు నా మొబైల్‌తోపాటు అన్ని ఖాతాలో పాస్‌వర్డ్‌లు తెలుసు. ఈ విషయంలో నేను చాలా పారదర్శకంగా ఉంటా. ఆమెకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చేశానంటూ చెప్పుకొచ్చాడు. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం సంక్రాంతి బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. కేవలం 6 రోజుల్లోనే రూ.100 కోట్ల షేర్‌ను రాబట్టి వెంకీ కెరీర్‌లో నయా బెంచ్ మార్క్ క్రియేట్ చేసింది. అనిల్ రావిపూడి కెరీర్ మైల్ స్టోన్ సినిమాగా నిలవడమే కాకుండా.. కెరీర్‌లో సెకండ్ హయ్యెస్ట్ గ్రాసింగ్ ఫిల్మ్‌గా నిలిచింది. ఈ చిత్రంలో నరేశ్, పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే, కోలీవుడ్ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మించారు.



# భారీ అంచనాలు పెంచుతున్న తండేల్

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య –సాయిపల్లవి కాంబోలో సినిమా వస్తుందంటే క్రేజ్ ఎలా ఉంటుందో తెలిసిందే. ఇప్పటికే లవ్ స్టోరీతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ స్టార్ యాక్టర్లు ప్రస్తుతం తండేల్‌లో నటిస్తున్నారు. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రం చందూ మొండేటి డైరెక్షన్‌లో తెరకెక్కుతోంది. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ మూవీ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. అయితే తాజాగా మరో క్రేజీ నిర్ణయాన్ని తీసుకున్నారన్న వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. తండేల్ మలయాళం వెర్షన్‌ను రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తుండగా.. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన కూడా ఉండబోతుందట. సాయిపల్లవికి మలయాళంలో సూపర్ క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఒకవేళ ఇదే నిజమైతే తండేల్ సినిమాకు మాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద వసూళ్లు పెరుగుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. తండేల్ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన బుజ్జి తల్లి సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోన్న తండేల్ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య–చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.





# షూటింగ్‌లో ప్రమాదం

## అర్జున్‌కపూర్, రకుల్‌ప్రీతిసింగ్ భర్తకు గాయాలు

బాలీవుడ్ నటుడు అర్జున్ కపూర్‌కి నిర్మాత రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీకి షూటింగ్‌లో ప్రమాదం జరిగింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ ఆలస్యంగా వెల్లడించింది. అర్జున్ కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మేరే హస్బెండ్‌కి బీవీ'. ఈ సినిమాను రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీ నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుపుకుంటుండగా.. షూటింగ్‌లో సెట్ పైకప్పు కూలిపోవడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో అర్జున్ కపూర్‌తో పాటు నిర్మాత జాకీ భగ్నానీకి గాయలు అయినట్లు సమాచారం. ఈ ప్రమాదంపై ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయిస్ అధ్యక్షుడు తివారీ స్పందిస్తూ షూటింగ్‌లో సెట్ పైకప్పు కూలిపోవడంతో ఈ ఘటన జరిగినట్లు వెల్లడించాడు. ఈ ఘటన జరిగి రెండు రోజులు అయ్యిందని.. అదృష్టవశాత్తూ, ఎవరూ తీవ్రంగా గాయపడలేదని తెలిపాడు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటామని భద్రతా కారణాల దృష్ట్యా ప్రస్తుతం ఆ ప్రదేశంలో షూటింగ్‌ను నిలిపివేసినట్లు తివారీ తెలిపాడు.



# ఎమర్జెన్సీని అడ్డుకున్న ఖలిస్తానీ రాడికల్స్ బృందం

కంగనా రనౌత్ నటించి, దర్శకత్వం వహించిన చిత్రం 'ఎమర్జెన్సీ. అనేక వివాదాల అనంతరం ఎట్టకేలకు జనవరి 17న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అయ్యింది. అయితే రిలీజ్ అనంతరం ఈ సినిమా అనేక అవాంతరాలను ఎదురుకుంటుంది. ఇప్పటికే బాంగ్లాదేశ్ లో ఈ సినిమాని బ్యాన్ చేయగా, ఇంగ్లాండ్ రాజధాని లండన్ లో గందరగోళం ఏర్పడింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. మాజీ భారత ప్రధాని ఇందిరా గాంధీ ప్రభుత్వంలో ఏర్పడిన చీకటి రోజులు ఎమర్జెన్సీ కాలాన్ని బేస్డ్ చేసుకొని ఈ సినిమా తెరకెక్కిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా స్పెషల్ ప్రాపగాండాతో తెరకెక్కించారని పలు చోట్ల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సిక్కుల్లో వ్యతిరేఖత ఎక్కువగా ఉంది. ఇదంతా పక్కనా పెడితే.. తాజాగా 'ఎమర్జెన్సీ' సినిమా ప్రదర్శన మధ్య, ఖలిస్తానీ రాడికల్స్ బృందం లండన్‌లోని సినిమా హాల్‌లోకి చొరబడి థియేటర్ లోపల గందరగోళం సృష్టిస్తూ సినిమా ప్రదర్శనను అడ్డుకుంది.





# ఖోఖో టీంకు శుభాకాంక్షలు తెలిపిన రాజమౌళి, మహేష్‌బాబు

తొలి ఖోఖో ప్రపంచకప్‌లో భారత్ సత్తా చాటిన విషయం తెలిసిందే. దేశరాజధాని ఢిల్లీ ఆతిథ్యమిచ్చిన ఈ వరల్డ్ కప్ మొదటి ఎడిషన్‌లో భారత పురుషుల, మహిళల జట్లు టైటిల్స్ గెలిచి సరికొత్త చరిత్ర సృష్టించాయి. అచ్చొచ్చిన స్వదేశీ క్రీడలో టోర్నీ ఆరంభం నుంచీ అసలు ఓటమన్నదే ఎరుగకుండా సత్తాచాటిన మన క్రీడాకారులు.. ఫైనల్‌లోనూ అదే ఆటతీరుతో తమకు ఎదురేలేదని నిరూపించారు. ఇరు విభాగాల్లోనూ నేపాల్ ప్రత్యర్థి కాగా రెండింట్లోనూ ఆ జట్టుకు పరాభవం తప్పలేదు. అయితే భారత్‌ను విశ్వవిజేతగా నిలిపినందుకు పురుషుల, మహిళల జట్లకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా టాలీవుడ్ సినీ ప్రముఖులు రాజమౌళితో పాటు మహేశ్ బాబు ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. భారతదేశపు ప్రాచీన క్రీడలలో ఒకటైన ఖో ఖో ప్రపంచ కప్‌ను ఈ సంవత్సరం ప్రారంభంలో భారత ఇరు జట్లు గెలుచుకోవడం సంతోషంగా ఉంది. అద్భుతమైన ప్రదర్శనలతో తొలి టైటిల్స్ గెలిచి దేశం గర్వించేలా చేసినందుకు భారత మహిళల, పురుషుల జట్లకు అభినందనలు అంటూ రాజమౌళి రాసుకొచ్చాడు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com